## అభరణాల ఎగుమతులకు ట్రంప్ దెబ్బ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత్‌పై విధించిన అధిక టారిఫ్‌లు దేశ ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా అభరణాలు, రత్నాల ఎగుమతులు భారీగా దెబ్బతిన్నాయి. భారత అభరణాలు, రత్నాలపై ట్రంప్ విధించిన 50 శాతం టారిఫ్‌లతో గడిచిన సెప్టెంబర్‌లో విలువైన రత్నాలు, ముత్యాలు, విలువైన రంగురాళ్ల ఎగుమతులు 76.7 శాతం క్షీణించాయి. బంగారం, ఇతర విలువైన లోహాల ఆభరణాల ఎగుమతులు 71.1 శాతం పడిపోయాయి. ఈ ఏడాది మే-సెప్టెంబర్ కాలంలో 58 శాతం క్షీణించి 202..8 మిలియన్లకు పతనమయ్యాయి. గతేడాది ఇదే కాలంలో వీటి ఎగుమ తులు 500.2 మిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 బుధవారం 5 నవంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79



విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# ఇవి హైదరాబాద్ రక్షణకు సంబంధించిన ఎన్నికలు

### వెంగళరావునగర్‌రోడ్‌షోలోకేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం



వెంగళరావునగర్

త్వరలో జరగనున్న ఉపఎన్నిక జూబ్లీహిల్స్‌కు మాత్రమే కాకుండా హైదరాబాద్ రక్షణకు సంబంధించిన ఎన్నికలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రాత్రి వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన రోడ్‌షోలలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో ఓపెన్‌టాప్ జీపుపై పర్యటిస్తూ పలు ప్రాంతాల్లో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. పదేళ్ల వరకు బీఆర్ఎస్ అధికారంలో ఉండగా, మజ్లిస్ పార్టీ మద్దతు పలికిందని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే దారిలో నడుస్తుందని చెప్పారు. ఇక్కడ ఎవరికి మంత్రి పదవి ఇవ్వాలన్నా, టికెట్ ఇవ్వాలన్నా దారుసలాంలో నిర్ణయం అవుతుందని, ఈ పరిస్థితి మన హైదరాబాద్‌కు, తెలంగాణకు అవసరమా ఆలోచించండన్నారు. నాడు ఇందిరాగాంధీ తెలంగాణ ఉద్యమాన్ని అణచివేసిందని తెలిపారు. సలావుద్దీన్ ఒవైసీ ఉన్న నాటి నుంచి ఇక్కడ మజ్లిస్ పార్టీ పెత్తనం చేసిందన్నారు. ఒకనాడు పాతబస్తీలో హిందువుల బస్తీలు - మిగతా2లో



## రికార్డు స్థాయి విజయం తథ్యం

- బిహార్‌లో జంగిల్‌రాజ్ నేతలకు ఘోర పరాభవం తప్పదు
- ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టీకరణ
- బీజేపీ మహిళా కార్యకర్తలతో సంభాషణ
- గత 20 ఏళ్లలో ఏన్నడూ లేనట్టి అద్భుతమైన విజయం ఈ ఎన్నికల్లో సాధించబోతున్నాం జంగిల్‌రాజ్ మనుషులకు ఘోరమైన పరాభవం తప్పదు
- ఇద్దరు యువరాజులు రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్ రాష్ట్రమంతటా తిరుగుతూ ప్రజల మద్దతు పొందడానికి తంటాలు పడుతున్నారు పార్టీ విజయం కోసం మహిళా కార్యకర్తలు కష్టపడి పని చేసు న్నారు.

6

# కుమ్మక్కయ్యారు

### ఫార్ములా-ఈ కేసులో కేటీఆర్ అరెస్టుకు అనుమతివ్వరేం?

### కాళేశ్వరం కేసు సీబీఐకి ఇస్తే 48 గంటల్లో అరెస్టన్నరు?

- కేసీఆర్, హరీశ్‌లను పోలింగ్‌లోగా అరెస్టు చేస్తారా?
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్
- ఎప్పటికైనా బీఆర్ఎస్ బీజేపీలో విలీనమయ్యేదే
- మీరు ఆత్మహత్య చేసుకొని బీఆర్ఎసను గెలిపించే కుట్ర
- బీజేపీ నాయకత్వంపై విరుచుకుపడ్డ ముఖ్యమంత్రి
- పదేళ్లు మునిసిపల్ మంత్రిగా ఉన్న చెత్తనాకొడుకు హైదరాబాద్‌లో చెత్త గురించి మాట్లాడుతున్నడు



హైదరాబాద్

కేసీఆర్, బీజేపీల మధ్య చీకటి ఒప్పందం ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కేసీఆర్‌కు లొంగకపోతే, రెండు పార్టీల మధ్య ఫెవికాల్ బంధం లేకపోతే జూబ్లీహిల్స్ పోలింగ్ తేదీలోగా కాళేశ్వరం కేసులో సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, కేసీఆర్, హరీశ్‌లను అరెస్టు చేయాలని సవాల్ విసిరారు. ఫార్ములా-ఈ కారు రేసు వ్యవహారంలో 50 కోట్ల రూపాయలు ఎలక్టోరల్ బాండ్ల రూపంలో కంపెనీ నుంచి వసూలు చేశారని, ఆధారాలతో సహా ఏసీబీ కేసు కట్టి కేటీఆర్‌ను అరెస్టు చేయడానికి అనుమతి అడిగితే రెండు నెలల నుంచి గవర్నర్ వద్ద ఫైల్ ఆగిపోయిందని ప్రస్తావించారు. కేటీఆర్‌ను అరెస్టు చేసేందుకు ఎందుకు అనుమతివ్వడం లేదని ప్రశ్నించారు. - మిగతా2లో



## ప్రధానిది నకిలీ డిగ్రీ

- అందుకే విద్యారంగాన్ని పట్టించుకోరు
- రీల్స్‌లో యువత తలమునకలై ఉండాలనేదే ఆయన యోచన
- బిహార్ సభల్లో రాహుల్ ఆరోపణలు

6

# ఇది సర్కారా? రౌడీ దర్బారా?

- వికాసానికి, విధ్వంసానికి మధ్య పోటీ: కేటీఆర్
- సబ్బండ వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్.. విద్యార్థుల భవిష్యత్ అంధకారానికి కుట్ర
- ఫీజు బకాయిలు అడిగితే బెదిరింపులా?
- జూబ్లీహిల్స్ ఫలితంతో కాంగ్రెస్ మైండ్ బ్లాంక్ కావాలి
- ఉద్యోగులు, విద్యార్థులను బెదిరించి ఏం సాధిస్తావని సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీత



హైదరాబాద్

పేదరికం కారణంగా ఏ విద్యార్థి కూడా విద్యకు దూరం కాకూడదనే మహోన్నత లక్ష్యంతో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తుంగలో తొక్కారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన పథకాన్ని ఉద్దేశపూర్వకంగా నిలిపివేసి లక్షలాది విద్యార్థుల కు ఉన్నత విద్య పొందే హక్కు దూరం చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్ అంధకారం చేసేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. - మిగతా2లో

# రాయదుర్గంలో డ్యుయిష్ బోర్స్ జీసీసీ

### వచ్చే రెండేళ్లలో వెయ్యి మందికి ఉద్యోగాలు

### జర్మనీ కాన్సుల్ జనరల్ బృందం

### మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ విజ్ఞప్తి

### ఫిన్‌టెక్ గ్లోబల్ కమాండ్ సెంటర్‌గా హైదరాబాద్: మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్

డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా రాయదుర్గంలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను మంగళవారం ప్రారంభించింది. ఈ సందర్భంగా జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్, కంపెనీ ప్రతినిధుల తో కూడిన బృందం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసింది. డ్యుయిష్ బోర్స్ జీసీసీతో వచ్చే రెండేళ్లలో వెయ్యి మందికి ఉద్యోగాలు దక్కుతాయని జర్మనీ బృందం సీఎంకు వివరించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ జీసీసీ కోసం హైదరాబాద్‌ను ఎంచుకున్న జర్మనీ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని, అందుకు ప్రజాప్రభుత్వం పూర్తి మద్దతుగా - మిగతా2లో



## తూటాకు తూటాతోనే జవాబు

- భారత్‌పై దుస్సాహసం చేస్తే దీటుగా బదులిస్తాం
- పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులకు అమిత్‌షా స్పష్టీకరణ

6

# భారతీయులే టార్గెట్

- తాత్కాలిక వీసాల తిరస్కరణకు కెనడా చట్టసవరణ?
- ఇమిగ్రేషన్ విభాగానికి మూకుమ్మడి తిరస్కరణ అధికారాలు
- ఈ ఏడాది ఆగస్టులో 74 శాతం భారత విద్యార్థి వీసాల తిరస్కరణ
- కొన్నేళ్లుగా భారత్ నుంచి కెనడాల్లో ఆశ్రయం కోసం దరఖాస్తులు
- 2024లో అంతర్జాతీయ విద్యార్థుల నుంచి కెనడాకు 20,245 దరఖాస్తులు
- కెనడా నిర్ణయంపై వలసల హక్కుల సంఘాలు తీవ్ర ఆందోళన
- కెనడా ప్రభుత్వం తన ప్రయత్నాలను మానుకోవాలని దాదాపు 300 సంఘాలు విజ్ఞప్తి

6



# పత్తి రైతుల ఆందోళనకు మాజీ ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి మద్దతు రైతుల పట్ల ప్రభుత్వం అన్యాయం చేస్తున్నది

**మర్రిగూడ, నవంబర్ 4 ప్రభాత సూర్య** నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని ఎర్రగాండ్లపల్లి లక్ష్మీ నరసింహస్వామి ఆగ్రో పత్తి మిల్లు ముందు పత్తి రైతులు చేపట్టిన నిరసన కార్యక్రమానికి మర్రిగూడ మాజీ ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ం "పత్తి దిగుబడిని ఎకరాకు 12 క్వింటాల నుండి 7 క్వింటాలకు తగ్గించడం రైతుల పట్ల తీవ్ర అన్యాయం. రైతులు శ్రమించి పండించిన పత్తికి సరైన న్యాయమైన ధర ఇవ్వకపోవడం, ప్రభుత్వం ఎటువంటి సహాయం చేయకపోవడం రైతులను కష్టాల్లోకి నెట్టింది" అన్నారు. అదేవిధంగా ఆయన మరింతగా మాట్లాడుతూ ం "రైతుల వద్ద మధ్య దళారి వ్యవస్థ ఉందని ప్రభుత్వం చెబితే, దానికి ఆధారాలు చూపాలి. రైతుల పట్ల మోసపూరిత వ్యాఖ్యలు చేయడం తగదు. తడిసిన పత్తిని వెంటనే కొనుగోలు చేసి, ఎంత పత్తి మిల్లు వద్దకు వచ్చినా నిర్దేశిత ధరలకు కొనుగోలు చేయాలి" అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "ప్రభుత్వం రైతులకు కార్పెట్లు, పడాలు లేదా ఎలాంటి సహాయక సామగ్రి అందజేసిందా?" అని అడిగి, రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్య వైఖరిని ఖండించారు. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పత్తి రైతులు, గ్రామస్తులు, స్థానిక నాయకులు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



# ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్

బకాయిలను వెంటనే విడుదల చేయాలి

కట్ట హరిబాబు



**నల్గొండ నవంబర్ 4 ప్రభాత సూర్య** నల్లగొండ జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట హరిబాబు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కట్ట హరిబాబు మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా, దాదాపు 9000 కోట్లకు పైగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పెండింగ్ లో ఉన్నాయని,పాత ప్రభుత్వం పోయి కొత్త ప్రభుత్వం అయినా వస్తే మా విద్యార్థుల బ్రతుకులు మారుతాయని ఎన్నో ఆశలు కన్నా విద్యార్థుల ఆశలు ఆవిరయ్యాయి. విద్యార్థుల జీవితాలు పెనం నుండి పొయ్యిలో పడ్డట్టు ఉందని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ వెనుకబడిన పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డాడు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకానికి తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. డిగ్రీ, పీజీ,ఇంజనీరింగ్ పూర్తిచేసిన వేలమంది విద్యార్థులకు ఫీజు రియంబర్మెంట్, స్కాలర్షిప్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్మెంట్ వస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజు రీఎంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలని హెచ్చరించారు. కార్యక్రమంలో , విద్యార్థి కట్టబోయిన రాజు, నాంపల్లి శివ,భను ప్రసాదు,రావుల శివ ,నాగరాజు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యాదవుల సదర్ సమ్మేళనం

సదర్ కమిటీ అధ్యక్షుడు ఈడుదుల కేశవులు యాదవ్

**చౌటుప్పల్. నవంబర్ 04. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మండల పరిధి దండు మల్కాపూరం గ్రామంలో శ్రీ గోపాలకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా యాదవుల సదర్ సమ్మేళనం నిర్వహించారు. తోలుత దున్నరాజులకు అలంకరణ పూజలు చేసి పలు విన్యాసాలు ప్రదర్శింపజేశారు. యాదవులతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై దున్నపోతు విన్యాసాలు తిలకించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు చిలకల శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు చినుకని మల్లేశం యదవ్,బండారి నర్సింహా, మల్లికార్జున దేవస్థాన కమిటీ అధ్యక్షుడు ఆవుల ఏసు యాదవ్, పాక చిరంజీవి యాదవ్, పబ్బు రాజు గౌడ్, అందోల్ మైసమ్మ చైర్మన్ చిలుకురి మల్లారెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఉపసర్పంచ్ మల్కాజ్గిరి కృష్ణ, యాదవ సంఘ గ్రామ అధ్యక్షుడు చింతల ఎల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు ఈడదుల బాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి సాగర్ల వినయ్, కోశాధికారి ఈడుదుల ఇంద్రసేన, సభ్యులు బోయిని గోపాల్, ఈడుదుల నరేష్, గోపనగోని నగేష్, గొలుసుల శ్రీశైలం, కతరగోని శివ, సదర్ నిర్వహణ అధ్యక్షుడు ఈడుదుల కేశవులు యాదవ్, ఈడుదుల రంజిత్, రాజేష్, కొత్త మహేష్ యాదవ్, బోయిని రాము యాదవ్,పెంబర్ల శ్రీకాంత్, బోయిని హరీష్ యాదవ్, మల్లికార్జున నిర్వహణ అధ్యక్షుడు ఈడుదుల విజయ్, రాంప్రసాద్ యాదవ్, ఈడుదుల సురేష్ యాదవ్,గోపి



లక్ష్మయ్య, ఈడుదుల ఎర్రయ్య, గోపనగోని పర్వతాలు, హరిప్రసాద్ యాదవ్, ఎర్రయ్య యాదవ్, ఈడుదుల మస్తాన్ బాబు, నార్లకొండ మాసయ్య, బోయిని లింగస్వామి, ఈడదుల ఆగయ్య యాదవ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అధికలోడ్ తో ప్రమాదకరంగా వెళ్తున్న భారీ వాహనాలపై చర్యలు తీసుకోవాలి

దుమ్ము ధూళితో నిత్యం ప్రమాదాలే

ప్రమాదాలు జరిగితేనే అధికారులు మేల్కొంటారా?

సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

రవాణా శాఖ సూపరిండెంట్కు సీపీఎం

ప్రతినిధి బృందం వినతిపత్రం

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 4 :**సంగారెడ్డి జిల్లాలో అధిక లోడ్ తో వెళ్తున్న భారీ వాహనాలపై చర్యలు తీసుకోవాలని, దుమ్ము ధూళితో నిత్యం ప్రమాదాలే జరుగుతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. ఈరోజు కందిలోని ఆర్టీఏ కార్యాలయంలో సూపరిండెంట్ శ్రీకాంత్ కు సీపీఎం ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ జిల్లాలో 131 క్వారీలు, 178 క్రషర్ల ద్వారా వేలాది వాహనాల ద్వారా రోజుకు హైదరాబాద్ తో పాటు వివిధ ప్రాంతాలకు కంకర, రాతిపొడి, చిప్పు తరలిస్తున్నారన్నారు. నిబంధనలకు విరద్దంగా భారీ వాహణాల్లో తరలించడం వల్ల జిల్లాలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అనేక రోడ్లు పాడవుతున్నాయి, దుమ్మిధూలీతో ప్రజల అనారోగ్యాలు పాల వుతున్నాయన్నారు. లక్డారంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు నిత్యం ఏ ప్రమాదం జరుగుతుందో అని బిక్కుబిక్కుమంటూ ప్రణాలు అరచేతిలో పెట్టుకుని బ్రతుకుతున్నారన్నారు. విచ్చలవిడిగా తిరుగుతున్న భారీ వాహనాలపై చర్యలు తీసుకుని, ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రమాదాలు జరిగితేనే అధికారులు హడావిడి కాకుండా పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని



కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కృష్ణ, నాయకులు బాగారెడ్డి, లక్ష్మణ్, లక్డారం రైతులు బి. ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం నూతన మున్సిపల్ కన్వీనింగ్ కమిటీ ఎన్నిక

**ఇబ్రహీంపట్నం ప్రభాత సూర్య 4** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులతో మున్సిపల్ జనరల్ బాడీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా సహాయ కార్యదర్శి వై. స్వప్న ముఖ్య అతిథులుగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన మున్సిపల్ కన్వీనింగ్ కమిటీ ఎన్నికలు నిర్వహించగా, చింతపట్ల ఎల్లేశ్ ను ఏకగ్రీవంగా నూతన మున్సిపల్ కన్వీనర్గా ఎన్నుకున్నారు. మొత్తం 21 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటైంది.దఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ మాట్లాడుతూ ఎకేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే విధంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చిందని, దాంతో అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించిన 45 కార్మిక చట్టాలు




కుదించబడ్డాయని, ఇది కార్మికులపై శ్రమదోపిడీకి దారితీస్తుందని పేర్కొన్నారు. కార్మికులందరూ ఏకం అయ్యి కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా, పీఎఫ్, ఈఎస్ఐ,బెనిఫిట్లు మరియు ఇతర హక్కుల కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా





నాయకురాలు జి. బాలమణి, బీసీడబ్ల్యూస్ యూనియన్ నాయకులు ఎం. దశరథ్, చి. యాదయ్య, జి. అంకమారావు, ఎం. నర్సింహ, చి. కుమార్, వెంకటేశ్, ఈ. వీరేశం, బి. యాదగిరి, అమాలి యూనియన్ దుర్గయ్య, జంగయ్య, ఎం.డి.ఎం శిరీష, ప్రేమలత, మున్సిపల్ యూనియన్ జంగమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో బి ఆర్ ఎస్ పార్టీ తరుపున ఇంటింటి ప్రచారం..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** జూబిలీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాదాపూర్ డివిజన్,బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్. సోమవారం రోజు కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఎర్రగడ్డ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం ను చేసారు. బాలానగర్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద భాస్కర్ రావు తో కలిసి బి ఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీతమ్మ ని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా ఓటర్లను ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థించడం జరిగింది. ప్రజల నుండి అనూహ్యంగా స్పందన రావడం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఉత్సాహం ను ఇచ్చిందని తప్పక బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయం సాధిస్తారు అని శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలేష్, సతీష్, మైనారిటీ నాయకులు అహ్మద్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండలో 69 టైక్వాండో ఎస్ జి ఎఫ్ డిస్టిక్ స్పోర్ట్స్ జోన్ అక్బర్ ఆలీ,, విమల



**నల్గొండ నవంబర్ 4 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణంలో పోలీస్ ఆడిటోరియం మంగళవారం 69 వ టైక్వాండో ఎస్ జి ఎఫ్ ఇంటర్ డిస్టిక్ జోన్ క్రీడలను జిల్లా యువజన, క్రీడా అధికారి ఎండి అక్బర్ అలీ,, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి దగ్గుబాటి విమల ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ,పట్టణ క్రీడాకారులను గుర్తించడం వారిని ఉత్తమ నైపుణ్యాలతో ప్రతిభ కనపరిచే క్రీడాకారులుగా తయారు చేయడం, దేశ ఖ్యాతిని పెంచడంలో మా వంతుగా కృషి చేస్తున్నామని ఈరోజు 69వ టైక్వాండో పోటీలు 17 సంవత్సరాల వయసు కలిగిన బాల, బాలికలను పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయిలో ఎంపిక అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి యూనస్, అంబటి ప్రణీత్,, నర్సిరెడ్డి, శంబులింగం, నాగరాజు, కర్ణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యూసఫ్ గూడ లో కాంగ్రెస్ పార్టీ మైనారిటీల ఆత్మీయ సమ్మేళనం..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని యూసుఫగూడ నందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా ఏర్పాటు చేసిన మైనారిటీ సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క , మంత్రులు పొన్నం ప్రభాకర్ , అడ్లూరి లక్ష్మణ్ , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ,ఏఐసీసీ సభ్యులు సంపత్ కుమార్ ,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్పొరేటర్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెద్దలు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు,మైనారిటీ సోదరులు,లేబర్ సెల్ నాయకులు,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు,సోదరీమణులు,యువ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,సేవాదళ్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ రాజీవ్నగర్లో ఓటర్ వెరిఫికేషన్ , బొట్టు కార్యక్రమం..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** జూబ్లీహిల్స్ రాజీవ్నగర్ పరిధిలో బూత్ నంబర్లు 80, 81, 82, 83, 85 , 86 గల ప్రాంతాల్లో మంగళ వారం రోజు ఓటర్ వెరిఫికేషన్, బొట్టు కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించబడింది. బొట్టు అంటే కేవలం ఒక చుక్క కాదు అది మహిళా శక్తికి, బాధ్యతకు, విశ్వాసానికి ప్రతీక. ఈ కార్యక్రమంలో మహిళలు బొట్టు పెట్టుకుంటూ "ఓటు హక్కు పవిత్రమైనది, దాన్ని ఉపయోగించడం మన కర్తవ్యం" అనే సందేశాన్ని పంచుకున్నారు. ప్రజాస్వామ్య బలానికి ఇది ఒక చిహ్నంగా నిలిచింది.స్థానిక నాయకులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ వివరాలను ధృవీకరించారు, కొత్త ఓటర్ల నమోదుకు మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమం ఉత్సాహంగా, స్ఫూర్తిదాయకంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి ,శక్తి కేంద్ర కోఆర్డినేటర్ నీలం శ్రీనివాస్ రాజు వారి టీం, ఔటర్ ఇంచార్జ్ రాజేష్ ,రాజు ఆయన టీమ్ రాజి, జ్యోతి, అంజలి, దివ్య, రీనా తదితరులు చురుకుగా పాల్గొన్నారు.ప్రతి బొట్టు ఓ బాధ్యత ప్రతి ఓటు ఓ మార్పు అంటూ వినూత్న ప్రచారం చేసారు.

# భావితరాల భవిష్యత్తు విద్యార్థులదే











ప్రభుత్వ బడుల్లో మౌలిక సదుపాయాలు
కల్పనకు ముందుకు రావాలి...
ప్రభుత్వ విద్య, వైద్యం బాగున్నప్పుడే పేదలకు న్యాయం...
మల్ల ఖంబ్ రాష్ట్రస్థాయి
ఛాంపియన్షిప్ క్రీడల ప్రారంభోత్సవం..
చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి...
మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్.నవంబర్ 4. ప్రభాత సూర్య :** భావితరాల భవిష్యత్తు విద్యార్థులదేనని వారికి ఎంత చేసిన తక్కువే అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ, 69వ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ట్రినిటీ విద్యాసంస్థల సౌజన్యంతో చౌటుప్పల్ పట్టణంలో మల్లఖంబ్ రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై వారి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రస్థాయి మల్లఖంబ్ క్రీడల ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఈ ఛాంపియన్షిప్ లో పాల్గొన్న 7 ఉమ్మడి జిల్లాల క్రీడాకారుల వందన సమర్పణ స్వీకరించారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. భావితరాల భవిష్యత్తు విద్యార్థులదేనని వారికి ఎంత చేసినా తక్కువేనని అన్నారు. విద్యార్థులు చదువులోనే కాదు క్రీడల్లో రాణించినప్పుడే మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటారని తెలిపారు. విద్యార్థులు చరవాణిలకు దూరంగా ఉండి క్రీడలకు దగ్గరగా ఉండాలని విద్యార్థులకు తెలిపారు. అంతేకాకుండా తమ పిల్లలను క్రీడల్లో పాల్గొనేటట్లుగా తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ విద్య,ప్రభుత్వ వైద్యం రెండు బాగున్నపుడే పేదలకు న్యాయం జరిగినట్లన్నారు. గ్రామాలలో మన చిన్ననాడు ప్రభుత్వ బడులు ఎలా ఉన్నాయో ఇప్పుడు కూడా అలాగే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మన ప్రభుత్వాలపైన ఉందన్నారు. ప్రభుత్వ బడులలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన కోసం తన వంతుగా ప్రభుత్వంతో మాట్లాడతానని తెలిపారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద కొంతమేర ప్రభుత్వ విద్యా సంస్థల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఇటీవల మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో 1.50 కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలు కల్పించామని గుర్తు చేశారు.సమాజసేవలో ఉన్న గొప్ప వ్యక్తులు ప్రభుత్వ బడుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మల్లఖంబ్ క్రీడను ప్రోత్సహిస్తున్న ట్రినిటీ విద్యాసంస్థల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి అభినందించారు. -విద్యార్థులు క్రీడల్లో ఉన్నతంగా రాణించాలి: జిల్లా విద్యాధికారి సత్యనారాయణ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి దేశ సేవకు అంకితం కావాలని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి సత్యనారాయణ అన్నారు. మల్ల ఖంబ్ క్రీడ విద్య విద్యార్థులు మానసిక ఒత్తిడిని తగ్గించి శారీరక దృఢత్వాన్ని కలిగిస్తుందన్నారు. పాఠశాలలో విద్యతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల విద్యాధికారి గురువారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగుదాల రమేష్ గౌడ్, బత్తుల విప్లవ కుమార్ గౌడ్, బొబ్బిళ్ళ మురళి, ట్రినీటి విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు, డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల,తాజా మాజా కౌన్సిలర్లు, క్రీడా అధికారులు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సేవారత్న అవార్డును అందుకోబోతున్న చెల్లం పాండురంగరావుకు అభినందనలు



**మర్రిగూడ, ప్రభాత సూర్య నవంబర్ 4 :** ప్రజా సేవా రంగంలో అహర్నిశం కృషి చేస్తూ విద్యార్థుల విజ్ఞానం, ప్రజా కళలకు చైతన్యం అందిస్తున్న ప్రముఖ సామాజిక కార్యకర్త, నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం తమ్మడపల్లి గ్రామం ఓ నిరుపేద కుటుంబానికి చెందిన పి.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, చెల్లం పాండురంగరావు “సేవారత్న మాన్ ఆఫ్ హ్యుమానిటీ ఎక్సలెన్స్ అవార్డు 2025” అందుకోబోతున్నారు. ప్రజానాట్యమండలి ద్వారా ప్రజా కళలను చైతన్యం చేస్తూ, ప్రజల్లో సాంస్కృతిక చైతన్యం, సామాజిక అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నందుకు ఈ అవార్డు ఆయనకు లభించింది. తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న పాండురంగరావును పలువురు అభినందించారు. ఈ సందర్భంగా పలువురు సాంస్కృతిక ప్రముఖులు, కళాకారులు, సామాజిక సేవకులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, “ప్రజా కళల ద్వారా సమాజానికి వెలుగునిచ్చే ఈయన సేవలు ఆదర్శప్రాయమని” అన్నారు. సామాజిక నిబద్ధతతో, మానవతా విలువలతో కృషి చేస్తున్న చెల్లం పాండురంగరావుకు అభినందనలు తెలియజేస్తూ, మరిన్ని సేవా కార్యక్రమాల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు..

## కరాటి పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపిక




**పెబ్బేరు నవంబర్04 ప్రభాత సూర్య** మహబూబ్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి జిల్లా ఎస్ జిఎఫ్ స్కూల్ గ్రేమ్స్ కరాటే పోటీలో పెబ్బేరుకు చెందిన విద్యార్థులు గెలుపొందారని మంగళవారం కరాటే మాస్టర్ శ్రీనివాసులు తెలిపారు. గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ జిల్లాలో ఎంపికైన వారికి ఉమ్మడి జిల్లాలో పోటీలు నిర్వహించినట్లు అండర్ 17 లో మేఘన పవన్ గెలుపొందినట్లు తెలిపారు. ఈ విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు కరాటే మాస్టర్ తెలిపారు.వీరిని పలువురు అభినందించారు

# భవిష్యత్తు ప్రణాళికతో ముందుకు వెళ్తాం





-ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్.నవంబర్ 04. ప్రభాత సూర్య :** భవిష్యత్తులో ఎంత వరద నీరు వచ్చిన ఇబ్బందులు కలగకుండా పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం చౌటుప్పల్ లోని వరద ప్రభావిత ప్రాంతాలను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పలు వార్డులలో కలియతిరిగి పరిశీలించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఊర చెరువు అలుగుబోయడంతో జాతీయ రహదారి సర్వీస్ రోడ్ పక్కన రోడ్డుపై నుంచి పారుతున్న వరద నీటిని పరిశీలించారు. లోతట్టు ప్రాంతాలు నీట మునగకుండా వరద నీరును పరిశీలించి,నీటిని మళ్ళించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయాలని అధికారులకు ఆదేశించారు.అనంతరం వారు మాట్లాడుతూ... అధిక వర్షాలతో చెరువులన్ని నిండుకుండలా మారి పడ్డ చినుకు పడ్డట్లే వరద రూపంలో కిందికి వస్తుందన్నారు.
చెరువులు నిండిన తర్వాత వచ్చే వరదతో గతంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ ఎడమ వైపు ఉన్న ప్రాంతమంతా వారం రోజులపాటు నీటిలోనే ఉండేదని గుర్తు చేశారు. ఈ వరద ముప్పును ముందే ఊహించి వరద వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చెరువు నుండి వచ్చే వరద నీటిని డైవర్షన్ చేసామన్నారు. నేషనల్ హైవే అథారిటీ సర్వీస్ రోడ్ పక్కన డ్రైనేజి నిర్మించడం వల్ల కాలనీలలో పడిన భారీ వర్షాల నీరు కిందికి రాకుండా డ్రైనేజి అడ్డంకిగా మారిందన్నారు. దీంతో సర్వీస్ రోడ్డుపై వరద నీరు చేరిందన్నారు. విషయం తెలిసిన వెంటనే ఈ ప్రాంతాలను స్థానిక ఆర్టీవో మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించి వరద నీరు, డ్రైనేజీ నీరు ఎక్కడ కూడా నిల్వ ఉండకుండా సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించామని తెలిపారు. నేషనల్ హైవే అథారిటీ కేవలం రోడ్డు పైన పడిన వర్షపు నీరు వెళ్లడానికి సరిపడా మాత్రమే సైడ్ డ్రైను ఏర్పాటు చేసిందన్నారు. 5,13 వార్డులలో సందర్శించి వరద నీటిని పరిశీలించారు. వలిగొండ రోడ్డు, వెంకటరమణ కాలనీ, జయభూమి వెంచర్ లలో నీటిని తాళ్ల సింగారం చెరువులోకి నీరు పోయే విధంగా హిటాచి తో నీటి ప్రవాహ కాలువను శుభ్రం చేయాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు. తంగేడిపల్లి నందలి బీసీ కాలనీ, రెడ్డిచెరువులను పరిశీలించి పైపులైనుకు అంచనాలు తయారు చేయవలసింది ఏ.ఈ ని ఆదేశించారు. వరద నీటితో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. మున్సిపల్ కమిషనర్, ఆర్డీఓ,స్థానిక కాంగ్రెస్ నాయకుల సమన్వయంతో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. చౌటుప్పల్ ఊర చెరువు అలుగునీరు ఎడవైపు ఉన్న బస్టాండ్, హ్యాండ్లూమ్ మార్కెట్, గృహ నివాసాలు, చిన్న కొండూరు రోడ్డు, గాంధీ పార్క్ సర్వీస్ రోడ్ లో ఉన్న వ్యాపార సముదాయాలు ముంపునకు గురికాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. భవిష్యత్తులో ఎంత పెద్ద వర్షం వచ్చినా కూడా ఎటువంటి వరద ఇబ్బందులు కలగకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి.శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుర్వినర్సింహగౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,బత్తుల విప్లవ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత సిగిరెట్ ప్యాకెట్స్ పట్టివేత



**చౌటుప్పల్.నవంబర్ 04. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో ప్రభుత్వంచే నిషేధింపబడిన సిగరెట్ ప్యాకెట్స్ అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై అజయ్ భార్గవ్ తెలిపిన వివరాలు ప్రకారం... చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మంగళవారం ప్రభుత్వ నిషేధిత సిగరెట్ ప్యాకెట్లు అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో వెంటనే పోలీస్ సిబ్బంది కే జానకి రాములు, రామకృష్ణ ఏఆర్పిసి లు అక్కడికి వెళ్లి వనపర్తి వీరయ్య అనే పేరు ఉన్న కిరాణా షాపును తనిఖీ చేయగా అందులో ప్యారిస్ సిగరెట్ బిగ్ ప్యాకెట్స్-50, హెచ్ 10 సిగరెట్స్-15 బాక్సులు, ఏ -10 సిగరెట్స్ 08 బాక్సులు దొరికాయని తెలిపారు. పోలీసుల విచారణలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంకు చెందిన వనపర్తి శివకుమార్ ( 32) ను షాప్ నిర్వహిస్తున్న వ్యక్తిగా గుర్తించామన్నారు. ఇట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై అజయ్ భార్గవ్ తెలిపారు.

## మూసి వేసిన రోడ్డును తెరవాలి......

ఆక్రమణలు తొలిగించాలి...
అధికారులు పట్టించుకోవాలి గ్రామస్తులు.....




**మియాపూర్ ప్రభాత సూర్య :** ట్రాఫిక్ రద్దీని తగ్గించి, అంతర్గత రోడ్లను అభివృద్ధి చేస్తున్న అధికారులు ఉన్న రోడ్డును ఆక్రమించి మూసి వేస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ డివిజన్ లోని దీప్తిశ్రీ నగర్ నుండి మక్త మహబూబ్ పేట్ కు వేసిన సీసీ రోడ్డు ను మక్త ప్రభుత్వ పాఠశాల వద్ద ఓ వ్యక్తి అడ్డుకుని రోడ్డును మూసి వేసి అడ్డుగా రేకులు అడ్డం పెట్టాడు. గతంలో కూడా ఇలాగే చేస్తే గ్రామస్తులు ఇటు అధికారులకు, అటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ కు పిర్యాదు చేయగా రవికుమార్ యాదవ్ అధికారులపై ఒత్తిడి తేవడం తో మూసి వేసిన రోడ్డు ను తిరిగి తెరిచారు. కొన్నాళ్ళు వాహన దారులు రాకపోకలు సాగించారు. కానీ అది ఎంతో కాలం లేకుండానే సదరు వ్యక్తి ఈ స్థలం నాది అంటూ మళ్ళీ మూసి వేసి రోడ్డుకు అడ్డంగా రేకులు పాతాడు. దీంతో రాకపోకలు ఆగిపోయాయి. మక్తా గ్రామస్థులు, రెడ్డి కాలని, బీకే ఎన్ క్లైవ్ కాలనీల నుండి చందానగర్, లింగంపల్లి వైపు కు రావాలంటే మియాపూర్ నుండి చుట్టు తిరిగి రావాల్సి ఉందని, దీంతో సమయాభావం ఏర్పడుతుందని వాహన దారులు వాపోతున్నారు. మూసి వేసిన రోడ్డును తెరిచి గ్రామస్తులతో పాటు చుట్టూ పక్కల కాలనీ ప్రజల కష్టాలు తీర్చాలని వారు కోరుతున్నారు. హైడ్రా కు పిర్యాదు చేస్తాం - గ్రామస్తులు ఆక్రమించిన వ్యక్తి పక్కకు తప్పుకోకపోతే తాము జి హెచ్ ఎం సి, అధికారులతో పాటు హైడ్రా అధికారుల దృష్టి కి తీసుకెళ్తామని గ్రామస్తులు హెచ్చరించారు. అడ్డుగా పెట్టిన రేకులను తక్షణమే తొలగించాలని కోరారు.

## భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరికలు...




**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ డివిజన్ పరిధిలో నీ ఆదిత్యనగర్ కు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, డివిజన్ బీ ఆర్ ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బీ ఆర్ ఎస్ పార్టీ లో చేరటం జరిగింది. చేరిన వాళ్లలో ఇమామ్, అయాన్, ఖదీర్,మొయినుద్దీన్,మొహ్మద్ సిరాజ్, ఎస్ కె ఖాజా, ఎస్ కె సలీం, ఎండి నూరుద్దీన్, ఎండి హాజీ,మునీర్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిత్యనగర్ బీ ఆర్ ఎస్ ప్రెసిడెంట్ షేక్ ఇమ్రాన్, వైస్ ప్రెసిడెంట్ ఇమ్రాన్, సెక్రటరీ అరవింద్, సలీం , నీలేష్, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## తంగడపల్లి చెరువులో కాలుజారి పడి వ్యక్తి మృతి



**చౌటుప్పల్. నవంబర్ 04. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల కేంద్రం, తంగడపల్లి గ్రామంలోని చెరువులో ఓ వ్యక్తి కాలు జారిపడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ ఎస్సై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... మృతుడు చామకూర రాజయ్య (51) మంగళవారం తన బావ అంజయ్యతో కలిసి సుమారు మూడు గంటల ప్రాంతంలో తంగడపల్లి చెరువు నిండినందున చూడడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చామకూర రాజయ్య కాలుజారి చెరువులో పడిపోగా పక్కనే ఉన్న తన బావ అంజయ్య రక్షించడానికి ప్రయత్నించగా అప్పటికే నీటిలో మునిగిపోయాడని వెంటనే ముగ్గురు వ్యక్తులు చెరువులోకి దూకి ఒడ్డుకు తీసుకొని రాగా అప్పటికే రాజయ్య చనిపోయాడని తెలిపారు. మృతుడి భార్య చామకూర లింగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రమేష్ తెలిపారు

## ప్రమాదం లో గాయపడిన యువతికి జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం( సూర్య ప్రతినిధి )**ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లో గల బారుగూడెం 18 వ వార్డు కి చెందిన మున్సిపల్ కార్మికుడు గుద్దేటి దండోరా కుమార్తె కవిత ఇటీవల రోడ్డు ప్రమాదాని కి గురై కుడి చెయ్యి విరిగిపోయి హాస్పిటల్ లో చికిత్స చేయించుకొని బారుగూడెం లోని వారి స్వగృహని కి రాగ స్థానిక కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టి కి తీసుకుపోవటంతో ఆ యువతి స్వగృహనికి వెళ్లి ప్రస్తుతం తన ఆరోగ్య పరిస్థితి ని తెలుసుకొని తనకు తన కుటుంబానికి మనో ధైర్యం చెప్పి వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా కల్పించారు. తన వంతు సహాయంగా అయిదు వేల రూపాయలు అందించారు. వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటి డైరెక్టర్ లు కొంపల్లి మహేష్ ఎన్ పి చారి మాజి సర్పంచ్ పల్లెర్ల పాండు స్థానిక కాంగ్రెస్ నాయకులు మారబోయిన అజయ్ కుమార్ ఎన్నబోయిన లక్ష్మీనారాయణ బొడ్డు మల్లేశం ఎన్నబోయిన నాగరాజు కుటుంబరావు కోటయ్య అంజయ్య పరమేష్ సాయి మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న సురేష్ రెడ్డి శేష్ రెడ్డి భద్ర చారి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# సునామీలతో మానవాళికి ముప్పు

సునామీలు అరుదుగా సంభవిస్తాయి. వస్తే మాత్రం మానవాళికి అమితంగా నష్టం చేకూరుస్తాయి. క్షణాల్లో ప్రాణాలను కబళిలిస్తాయి. ఊరూవాడ మొత్తాన్ని ఏకం చేస్తాయి. భారీగా ప్రాణనష్టం, ఆస్తినష్టానికి కారణ భూతాలు అవుతాయి. సునామీ లపై ప్రజలలో అవగాహన స్థాయి పెంచేందుకు ప్రతియేటా నవంబర్ 5న ప్రపంచ సునామీ అవగాహన దినోత్సవంగా పాటించాలని ఐక్యరాజ్య సమితి పిలుపు నిచ్చింది. క్రీ.పూ. 426 ఆరంభంలో గ్రీకు చరిత్రకారుడు తుసైదిదేస్ తన పుస్తకం పెలిపొంనేసియన్ యుద్ధ చరిత్రలో సునామి కలుగచేసే కారణముల గురించి చర్చించి, అవి భూకంపం వల్లే సంభవిస్తాయని చెప్పాడు. ప్రపంచ వ్యాప్తంగా వందేళ్లలో 58 సునామీలు సంభవించాయి. రెండున్నర లక్షల మంది మృత్యువాత పడ్డారు. 2004లో వచ్చిన సునామీతో సుమారు 2,40,000 మంది వరకు అసువులు బాసారు. మరో 48,000 మంది కనిపించకుండా పోయిన విషయం విదితమే. ఈ సునామీ 14దేశాల వారిని ప్రభావితం చేసింది. అంతకు ముందు 1960 మేలోనూ, 1945 నవంబర్‌లోనూ సునామీలు సంభవించాయి. జపాన్ కు చెందిన గోహి అనే రైతు 1985లో సముద్రం వెనక్కి వెళ్లడాన్ని గుర్తించాడు. శబ్ద తరంగాల్లో మార్పును గమనించాడు. దీంతో సునామీ రాబోతుందని గుర్తించాడు. ప్రజలకు హెచ్చరిక చేయడానికి తన వరిపొలం మొత్తాన్ని తగుల బెట్టాడు. ఈ మంటల ద్వారా ప్రజలు రానున్న ఉపద్రవాన్ని గుర్తిస్తారని భావించి రైతు ప్రజల ప్రాణరక్షణకు పూనుకున్నాడు. ఇలా ఆయన ప్రేరణతో "వరల్డ్ సునామీ అవేర్నెస్ డే" వచ్చింది. అప్పటి వరకు సునామీపై ముందస్తు సమాచారం అందించే కేంద్రం ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేదు. దీంతో భారత ప్రభుత్వం కూడా తేరుకుని సునామీ హెచ్చరిక కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఆ మేరకు అప్పటికే ఇంకాయిస్ ద్వారా మహా సముద్ర సమాచార సేవలు అందుతుండడంతో దీనికి అనుబంధంగానే సునామీ హెచ్చరిక కేంద్రం నెలకొల్పింది. 2005 నుంచి 2007 వరకు ఆపరేషన్ ప్రక్రియ కొనసాగింది. 2007లో పూర్తి స్థాయిలో "ఇండియన్ సునామీ ఎర్లీ వార్నింగ్ సిస్టం" కేంద్రంగా అవతరించింది. మత్స్యకారులకు ఉపయోగకర సేవల కోసం హైదరాబాద్ లో 1999లో ప్రగతినగర్ సమీపంలో పొటెన్షియల్ ఫిషింగ్ జోన్ (పీఎఫ్జెడ్)గా ఇంకాయిస్ ఆవిర్భవించింది. సునామీకి ముందు మొదట సముద్రంలో భూమి కంపిస్తుంది. అలా భూప్రకంపనలు జరిగిన 5%-%6 నిమిషాలకు ఇంకాయిస్ కు సమాచారం అందుతుంది. సముద్ర భూభాగంలో అమర్చిన సిస్మో మీటర్ల ఆధారంగా శాటిలైట్ ద్వారా భూకంపనలు జరిగిన సమాచారం ఇంకాయిస్ కు చేరుతుంది. ఆ తర్వాత భూకంపం ప్రభావంతో సునామీ ఉత్పన్నమయ్యే అవకాశం ఉందా? లేదా? అనే దానిపై దృష్టి సారిస్తారు. సముద్ర జలాలకు కొద్ది కి.మీ దూరంలో ఏర్పాటుచేసిన 'సునామీ బోయ్ నెట్వర్క్' పరికరాల ఆధారంగా కెరటాల ఎత్తు, వాయు దిశను పరిశీలించి సునామీని గుర్తిస్తారు. సునామీ అన్న పదం జపనీస్ భాషకు చెందింది. హార్బర్ కెరటం అని దీని అర్థం. సునామీలు ఏర్పడినప్పుడు రాకాసి అలలు 100 అడుగుల ఎత్తు వరకు వెళతాయి. పసిఫిక్ మహాసముద్రంలో రింగ్ ఆఫ్ ఫైర్ కారణంగానే 80 శాతానికి పైగా సునామీలు సంభవిస్తున్నాయి. సునామీ అలలు గంటకి 805 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. ఒక జెట్ విమానం స్పీడ్‌తో ఇది సమానం. ప్రపంచంలో జపాన్ తర్వాత అమెరికాలోని హవాయి, అలస్కా, వాషింగ్టన్, ఒరెగాన్, కాలిఫోర్నియాకు సునామీ ముప్పు ఎక్కువ. అందులో హవాయి దీవులకి ఉన్న ముప్పు మరెక్కడా లేదు. ప్రతీ ఏడాది అక్కడ సునామీ సంభవిస్తుంది. ప్రతీ ఏడేళ్లకి తీవ్రమైన సునామీ ముంచేస్తుంది. హిందూ మహాసముద్రంతో అనుబంధంగా ఉన్న 28 దేశాలకు సునామీ హెచ్చరికలు మన హైదరాబాద్ నుంచే వెళ్తుంటాయని చాలా మందికి తెలియని విషయం. సముద్రాల్లో ఏర్పడే భూప్రకంపనల నుంచి సునామీ రాక.. సముద్రపు అలల ఎత్తు.. వేగం.. వాటి తీవ్రత ఏమేర ఉంటుందో నిమిషాల్లో భారత్‌తో పాటు ఆయా దేశాలకు చేరవేసే 'విజ్ఞాన వాహిని' భాగ్యనగర సొంతమనే విషయం గర్వకారణం. నగర కీర్తి కెరటంగా 'ఇంకాయిస్' (భారత జాతీయ మహా సముద్ర సమాచార సేవా కేంద్రం) పరిఢ విల్లుతోంది. ప్రపంచంలో మూడు దేశాల్లో సునామీ హెచ్చరిక కేంద్రాలు ఉంటే అందులో హైదరాబాద్ లోని ఇంకాయిస్ ఒకటి. మిగతా రెండు ఇండోనేషియా, ఆస్ట్రేలియా దేశాల్లో ఉన్నాయి. సముద్రంలో చేపలు ఎక్కువగా లభ్యమయ్యే ప్రాంతాలను గుర్తించి వారికి చేరవేసే కేంద్రంగా మాత్రమే ఉండేది. ఆ తర్వాత కొద్ది కాలానికి "ఓషియన్ స్టేట్ ఫోర్కాస్ట్ సేవలను" ప్రారంభించింది. సముద్ర భాగంలో వాయు దిశ, అలల వేగం, వాటి ఎత్తు, ఉష్ణోగ్రత వివరాలను అందించే సేవలకు అంకురార్పణ చేసింది. సునామీ, సముద్ర విపత్తులపై ఇంకాయిస్ విస్తృతమైన అవగాహన కల్పిస్తోంది. ముఖ్యంగా తీర ప్రాంతాల్లో సునామీ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నారు. సునామీ వచ్చే సమయంలో సంకేతాలు ఏవిధంగా ఉంటాయి, ప్రకృతి పరంగా జరిగే మార్పులు, ప్రమాదం నుంచి బయట పడేందుకు అనుసరించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తోంది. ఆయా ఆధునిక పరికరాల ద్వారా సునామీ రాకను గుర్తించడమే కాకుండా తీరాన్ని ఎంత సమయంలో చేరుకుంటుంది, ఎంత ఎత్తులో కెరటాలు వస్తాయి, దాని తీవ్రత ఏమేర ఉంటుందో ఇంకాయిస్ అంచనా వేస్తుంది. అలా సేకరించిన సమాచారాన్ని జిల్లా స్థాయిలో ఉండే డిస్ట్రిక్ ఎమర్జెన్సీ సెంటర్లు, రాష్ట్ర స్థాయిలో ఉండే ఎస్ఈఓసీ (స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్), జాతీయ స్థాయిలో ఉండే ఎన్డీఎంఏ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ), ఎంహెచ్ఏ (మినిస్ట్రీ ఆఫ్ హోం సైన్సెస్)లకు వెబ్సైట్, మెయిల్, ఎస్ఎంఎస్ ల ద్వారా కేవలం పది నిమిషాల లోపే చేరవేస్తుంది. మూడు స్థాయిల్లో ఇంకాయిస్ సమాచారం అందిస్తుంది. వార్నింగ్, అలర్ట్, వాచ్ స్థాయిల్లో సందేశం పంపుతుంది.

# సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకుని పరిహారం ఉండాలి



మొంథా తుఫాన్ రెండు తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేసింది. అపారంగా పంటలకు నష్టం జరిగింది. రోడ్లు, భవనాల శాఖకు, విద్యుత్ సంస్థకు అపార నష్టం జరిగింది. నదులు, వాగులు, వంకలు, చెరువులు ఉప్పొంగి అనేక చోట్ల గండ్లు పడ్డాయి. వందలాది గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. అనేక ఇళ్లు నేల కూలాయి. వేల కోట్లలో నష్టం జరిగింది. తెలంగాణలో వరంగల్, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, హనుమకొండ, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్, జనగాం, కరీంనగర్ మొదలైన జిల్లాల్లో 2.5 లక్షల ఎకరాల్లో వరి, 1.51 లక్షల ఎకరాల్లో పత్తితో పాటు మిర్చి, మొక్కజొన్న మొదలైన పంటలు 5 లక్షల ఎకరాల్లో దెబ్బతిన్నాయని వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనా వేసింది. క్షేత్రస్థాయి పరిశీలనలో పంటల విస్తీర్ణత ఇంకా ఎక్కువగా ఉంటుంది. పంట నష్టంతోపాటు రెండు డిస్కంల పరిధిలో విద్యుత్ సంస్థకు 10 వేల కోట్ల దాకా నష్టం జరిగింది. 4,576 కిలోమీటర్ల మేర రహదార్లు దెబ్బతిన్నాయి. 302 కల్వర్టులు ధ్వంసమయ్యాయి. రహదారుల మరమ్మతు లకు 2,713 కోట్ల అవసరమని ఆర్ అండ్ బి శాఖ మంత్రి పేర్కొన్నారు. తుఫాన్ వల్ల జరిగిన మొత్తం నష్టం రూ. 5,265 కోట్లుగా ప్రాథమిక అంచనా వేశారు. నష్టం ఇంకా పెరుగుతుంది. తెలంగాణలో పంట కాల్వల, మురుగు కాల్వల నిర్వహణ సరిగా లేకపోవటం, ముళ్లకంపలు, పూడికలతో కాల్వలు నిండి ఉండటం వల్ల వరదలు, భారీ వర్షాలు వచ్చినప్పుడు కాల్వలకు గండ్లు పడి పంటలు ముంపునకు గురవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో మురుగు నీటి కాల్వలే లేవు. తెలంగాణ ప్రభుత్వం ఎకరా పంటకు నష్ట పరిహారంగా 10 వేల రూపాయలు ప్రకటించింది. ఇది రైతుకు ఊరటనివ్వదు. ఎకరా సేద్యానికి రూ. 35 వేలకు పైగా రైతు పెట్టుబడి పెట్టాడు. అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఇచ్చే పరిహారం రైతు నిలదొక్కుకోవటానికి ఉపయోగపడదు. రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకుని కనీసం ఎకరాకు రూ. 20 వేల పరిహారం ఇవ్వాలి. కౌలు రైతులకు పరిహారమే లభించడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ, పశ్చిమగోదావరి, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు మొదలగు జిల్లాల్లో మొంథా తుఫాన్‌వల్ల లక్షా, 38 వేల హెక్టార్లలో పంటలకు నష్టం జరిగిందని, 12,215 హెక్టార్లలో ఉద్యాన వన పంటలు దెబ్బతిన్నాయని, ఆక్వారంగంలోని 32 వేల ఎకరాల్లో రైతాంగం నష్టపోయారని, 2,261 పశువులు చనిపోయాయని, 4,794 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రోడ్ల, కల్వర్టులు, వంతెనలు దెబ్బతిన్నాయని, 311 కల్వర్టుల, వంతెనలకు నష్టం వాటిల్లిందని, విద్యుత్ సంస్థకు అపారంగా నష్టం జరిగిందని, మొత్తం నష్టం 5,244 కోట్ల రూపాయలగా ప్రాథమిక అంచనాను కూటమి ప్రభుత్వం కేంద్రానికి పంపింది. క్షేత్ర స్థాయి పరిశీలనలో నష్టం చాలా ఎక్కువ ఉండే పరిస్థితి ఉంది. అనేక చెరువులు, వాగులకు గండ్లు పడి పంటలతోపాటు వందలాది గ్రామాలు నీటమునిగాయి. అనేక చోట్ల రాకపోకలు స్తంభించి పోయాయి. వరదలకు కొద్ది మరణాలు సంభవించాయి. ఆంధ్రప్రదేశ్‌లో పంటల నష్టంపై భిన్నాభిప్రాయా లున్నాయి. 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, కూటమి ప్రభుత్వం పంట నష్టాన్ని తక్కువ చేసి చెబుతుందనే విమర్శలు వస్తున్నాయి. కూటమి ప్రభుత్వ పంట నష్టం తక్కువగా చెప్పడం ద్వారా రైతులకు నష్టపరిహారం కింద ఇచ్చే మొత్తాన్ని తగ్గించుకోవడం కోసమేననే అభిప్రాయాలు వస్తున్నాయి. పంటలు కోల్పోయిన రైతాంగానికి ఇచ్చే పరిహారం కూడా, వారికి ఊరట ఇవ్వటం లేదు. రైతు ఇప్పటికే ఎకరాకి రూ. 35 వేలు దాకా సేద్యానికి పెట్టుబడి పెట్టాడు. కౌలు రైతులు అదనంగా మరో రూ. 15 వేలు కౌలు రూపంలో చెల్లించాడు. ప్రభుత్వం ప్రకటించే నష్ట పరిహారం ఎకరాకు ఎంత అన్నది ఇంకా ప్రకటించలేదు. కనీసం ఎకరాకి రూ. 20 వేలు నష్ట పరిహారం ప్రకటించాలి. కౌలు రైతులకు నష్ట పరిహారం సమస్యగా మారింది. వైసిపి పాలన కాలంలో పంటల బీమా పథకానికి ప్రీమియం మొత్తం ప్రభుత్వమే చెల్లించడం వల్ల పంట నష్టానికి కొంత మేరకు పరిహారం అందేది. కారణం తెలియదు గాని చంద్రబాబు ప్రభుత్వం రైతాంగం తరపున ఈ సంవత్సరం ప్రీమియం చెల్లించలేదు. ఫలితంగా బీమా సంస్థల నుంచి రైతాంగానికి పరిహారం లభించక నష్టపోతున్నారు. బీమా పరిహారం లభించి ఉంటే, అది రైతుకు ఉపయోగం ఉండేది. ఇన్‌పుట్ సబ్సిడీ కింద ఇప్పటికే రైతులకు రూ. 595 కోట్లు కూటమి ప్రభుత్వం ఇవ్వాల్సిఉంది. పంటలు ముంపునకు గురైనప్పుడు, రైతాంగం నుండి ఎటువంటి వంకలు పెట్టకుండా మద్దతు ఇచ్చి ప్రభుత్వ సంస్థలే కొనుగోలు చేయాలి. మొంథా తుఫాన్ గురైన రైతుల నుండి పంట కొనుగోళ్లు చేయాలంటే, పంట నష్ట పరిహారం కోసం పేర్లు నమోదు చేసుకోరాదని, చేసుకుంటే నష్ట పోగా మిగిలిన పంటను మిల్లర్లు ఇచ్చే రేటుకు అమ్ముకోమని, కొనుగోలు కేంద్రాల్లో కొనే అవకాశం లేదని అధికారులు కొన్ని ప్రాంతాల్లో రైతులకు తెగేసి చెబుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముంపునకు గురైన పంటలకు మద్దతు ధర ఇచ్చే అవకాశం లేదని మిల్లర్లు చెబుతున్నారు. అలాంటప్పుడు మిల్లర్లు ఇచ్చిన ధరకే రైతులు అమ్ముకోవాలి. ఫలితంగా రైతు తీవ్రంగా నష్టపోతాడు. రాష్ట్రంలో అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు ప్రతి సంవత్సరం సంభవిస్తూనే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వరదలు రావటానికి, పంటలు ముంపుకి గురి కావటానికి కారణమైన నదుల, వాగుల, కాల్వల, చెరువుల కరకట్టలను పటిష్ట చేయడం, పూడికలు తీయడం, డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరణ చేయడం ద్వారా నష్టాన్ని తగ్గించవచ్చు. వీటి పట్ల రాష్ట్ర పాలకులు దృష్టి పెట్టకపోవడం వల్ల తుఫాన్ల సందర్భంగా పంటలకు అపార నష్టం జరుపుతున్నది. రెండు రాష్ట్రాల్లో తీవ్ర సంక్షోభంలో ఉన్న రైతాంగం, మొంథా తుఫాన్ వల్ల పంటలు నష్టపోయి మరింత సంక్షోభంలో కూరుకుపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. కౌలు రైతులతోసహా నష్టపోయిన రైతులకు ఎకరాకు కనీసం రూ. 20 వేలు ఇవ్వాలి. ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతుల నుండి మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకులు ఇచ్చిన పంట రుణాలు రద్దు చేయాలి. పంటకాల్వల, డ్రైనేజీ కాల్వలను ఆధునీకరణ చేయాలి. సహాయం పొందడం పాలకుల భిక్షకాదని, అది తమ హక్కు అని రెండు రాష్ట్రాల రైతాంగం సాధనకు ఉద్యమించాలి.

# సాహితీ మహారథి దాశరథి



"నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని నినదించి నిజాంపాలనపై కలం ఎత్తిన దాశరథి కృష్ణమాచార్య సాహితీ ప్రస్థానంలో అభ్యుదయ కవి. నిజాంకు వ్యతిరేక ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లి..." ఓ నిజాము పిశాచమా? కానరాదు / నిన్నుబోలిన రాజు మాకెన్నడేని? అంటూపళ్ళు తోముకోవడా నికిచ్చే బొగ్గుతో నిజామాబాద్ జైల్లో(ఖిల్లా ) ఉన్నపుడు, జైలు గోడల మీద పద్యాలు రాసి దెబ్బలు తిని, అక్కడ నుంచే తన కవిత్వం ద్వారా పోరాటాన్ని కొనసాగించిన ధీశాలి దాశరథి కృష్ణమాచార్యులు. 'నా గీతావళి ఎంత దూరము ప్రయాణంబౌనో అందాక ఈ భూగోళంబునకగ్గి పెట్టెద' అని ఆయన నినదించారు. 'నను గని పెంచినట్టి కరుణామయి నా తెలంగాణ' అని అంటూ దాశరథి పుట్టిన ప్రాంతంపై మమకారాన్ని చాటుకోవటంతో పాటు రుద్రవీణ కావ్యాన్ని తెలంగాణకు అంకితమిచ్చారు. 'అనాదిగా సాగుతోంది - అనంత సంగ్రామం అనాథునికీ ఆగర్భ శ్రీమంతునికీ మధ్య' అంటూ తనలోని సామ్యవాద ఆలోచనలను దాశరథి వ్యక్తీకరించారు. తెలంగాణ ప్రజల కన్నీళ్లను 'అగ్నిధార'గా మలిచి నిజాం పాలన మీదికి ఎక్కుపెట్టిన మహాకవి దాశరథి కృష్ణమాచార్య. దాశరథి గా ఆయన సుప్రసిద్ధుడు. పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకొని తెలంగాణ విముక్తి కోసం ఉద్యమించిన దాశరథి ప్రాతఃస్మరణీయుడు. "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అని గర్వంగా ప్రకటించి తెలంగాణ ఉద్యమానికీ ప్రేరణనందించిన కవి దాశరథి. దాశరథి కృష్ణమాచార్య 1925 జూలై 22 న వరంగల్ జిల్లా (ప్రస్తుతం మహబూబాబాద్) చిన్న గూడూరు గ్రామంలో జన్మించాడు. బాల్యం ఖమ్మం జిల్లా మధిరలో గడిచింది. ఉర్దూలో మెట్రిక్యులేషను, భోపాల్ విశ్వవిద్యాలయం నుండి ఇంటర్మీడియెట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు సాహిత్యంలో బియ్యే చదివాడు. సంస్కృతం, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో మంచి పండితుడు. చిన్నతనంలోనే పద్యం అల్లటంలో ప్రావీణ్యం సంపాదించాడు. ప్రారంభంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా ఉండి రెండో ప్రపంచయుద్ధం సమయంలో ఆ పార్టీ వైఖరి నచ్చక ఆ పార్టీ నుంచి బయటకు వచ్చి, హైదరాబాదు సంస్థానంలో నిజాం అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో పాలుపంచుకున్నాడు. నిజాం పాలనలో రకరకాల హింసలనుభవిస్తున్న తెలంగాణాను చూసి చలించిపోయాడు. పీడిత ప్రజల గొంతుగా మారి నినదించాడు. "మా నిజాం రాజు జన్మజన్మల బూజు".రైతుదే తెలంగాణము రైతుదే. ముసలి నక్కకు రాచరికంబు దక్కునే అని గర్జించాడు. దగాకోరు బటాచోరు రజాకారు పోషకుడవు, దిగిపొమ్మని జగత్తంత నగారాలు కొడుతున్నది, దిగిపోవోయ్, తెగిపోవోయ్' అని నిజామును సూటిగా గద్దిస్తూ రచనలు చేసాడు. ఆంధ్రమహా సభలో చైతన్యవంతమైన పాత్ర నిర్వహించి నిజాం ప్రభుత్వం చేత జైలు శిక్ష అనుభవించాడు. నిజామాబాదు లోని ఇందూరు కోటలో ఆయన్ని మరో 150 మందితో ఖైదు చేసి ఉంచింది, నిజాము ప్రభుత్వం. ఆయనతో పాటు ఖైదులో వట్టికోట ఆళ్వారుస్వామి కూడా ఉన్నాడు. . మంచి ఉపన్యాసకుడు. భావప్రేరిత ప్రసంగాలతో ఊరూరా సాంస్కృతిక చైతన్యం రగిలించాడు. ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్మాతల్లో ఒకడు. 1953లో తెలంగాణ రచయితల సంఘాన్ని స్థాపించి అధ్యక్షుడుగా జిల్లాల్లో సాహితీ చైతన్యాన్ని నిర్మించాడు. ఉపాధ్యాయుడిగా, పంచాయితీ ఇన్స్పెక్టరుగా, ఆకాశవాణి ప్రయోక్తగా ఉద్యోగాలు చేసాడు. ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవిగా 1977 ఆగష్టు 15 నుండి 1983 వరకు పనిచేసాడు. రాష్ట్ర, కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతులు గెల్చుకున్నాడు. సాహిత్యంలో దాశరథి అనేక ప్రక్రియల్లో కృషి చేసాడు. కథలు, నాటికలు, సినిమా పాటలు, కవితలు రాసాడు. అనేక సినిమాలకు గీతాలు రచించి అభిమానుల్ని సంపాదించుకున్నాడు. మీర్జాగాలిబ్ ఉర్దూ గజళ్ళను తెలుగులోకి గాలిబ్ గీతాలు పేర అనువదించాడు. తల్లి మీద, తల్లి తెలంగాణ మీద ఆయన రచించిన పద్యాలు ఇప్పటికీ ఎందరికో ఉత్తేజాన్ని కలిగిస్తున్నాయి. "అగ్ని ధారను తన జైలు సహవాసి.. వట్టికోట అళ్వారు స్వామికి అంకితమిచ్చాడు. మరో కవితా సంపుటి రుద్రవీణను.. తెలంగాణా ప్రజలకు అంకితమిచ్చాడు. ఈయన రాసిన 'తిమిరంతో సమరం' కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందింది. 'కవితా పుష్పకం' అనే కావ్యానికి ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ బహుమతి లభించింది. దాశరథి 'బాల సరస్వతి తెలుగు-ఇంగ్లీషు నిఘంటువును' రాశారు. గీతగోవింద వ్యాఖ్యానం చేశాడు. ఆంధ్ర విశ్వవిద్యాలయం దాశరథిని కళాప్రపూర్ణ అనే బిరుదుతో సత్కరించింది. 1953లో తెలంగాణా రచయితల సంఘాన్ని స్థాపించాడు. రుద్రవీణ, మహాంద్రోదయం, మార్పు నా తీర్పు, ధ్వజమెత్తిన ప్రజ, మహాబోధి, పునర్నవం, అమృతాభిషేకం, నవమంజరి, గాలిబ్ గీతాలు, ఆలోచనా లోచనాలు, అమృతవల్లి, ధ్వజమెత్తిన ప్రజ (కవిత్వం ). మస్తిష్కంలో లేబరేటరీ ( విజ్ఞాన శాస్త్ర కవిత) తదితర 30 పుస్తకాలు వెలువరించాడు. రుబాయి, గజల్ ప్రక్రియలను మొదటిగా తెలుగులోకి అనుదించినది %-% దాశరథి. హీరాలాల్ మోరియా కవితలను తెలుగులోకి అనువదించాడు. ఆచార్య ఆత్రేయ తన దర్శకత్వంలో వచ్చిన 'వాగ్దానం' చిత్రంలో మొట్టమొదటి పాటను దాశరథితోనే రాయించారు. 'నా కంటిపాపలో నిలిచిపోరా/ నీ వెంట లోకాలు గెలువనీరా' అనే పాటలో దాశరథి చిన్న చిన్న పదాలతో చేసిన భావ ప్రకటన వింటే తనువు, మనసు పులకించకుండా ఉండవు. దాశరథి రాసింది మొదట ఈ పాటే అయినా, ఆయన పాటలు రచించిన 'ఇద్దరు మిత్రులు' సినిమా ముందుగా విడుదల అయింది. అందుకే 'ఖుషీ ఖుషీగా నవ్వుతూ' అనే పాటను దాశరథి మొదటి పాటగా చెపుతుంటారు. సినిమా పాటల కోసం ఖవ్వాలి అనే ఉర్దూ పాటల్ని అనుసరించారు. సినిమాల్లో వీణ పాటలు ఎక్కువ రాసిన ఘనత దాశరథికే దక్కుతుంది. పాటల రచయితగా దాశరథి చేసిన ప్రయోగాలు తెలుగు సినిమా ఉన్నంతకాలం నిలిచిపోతాయి. పొట్టివాడైనా గట్టివాడని చాలా మంది సంబోధించారు. ఈయన రాసిన నాటికల సంపుటి 'నవమి'. ఈయన మహాశిల్పి జక్కన అనే చారిత్రక నవల రాశారు. తెలుగు పతాకం ఎరుగని దిశయే లేదు.. తెలుగు వెలుగు దూరలేని కోశం లేదు.. అని అన్నారు."జండా ఒక్కటి మూడు వన్నెలది దేశం ఒక్కటే.." అన్నారాయన. అడుగడుగునా.. ఎడదనెత్తురు గడగడమని తాగినావు%ూ% అంటూ నిజాం నిరంకుశ పాలనను ఎత్తిచూపాడు. తీగెలను తెంపి అగ్నిలో దింపినావు / నా తెలంగాణ కోటి రత్నాల వీణ." (అగ్నిధార ) ప్రాణము లొడ్డి ఘోర గహనాటవులన్ పడగొట్టి%ూ%. తెలంగాణము రైతుదే, ముసలి నక్కకు రాచరికంబు దక్కునే". కోటి కోటి దీపాలనేనురా తెలగాణ నిగళాల తెగగొట్టి ఆకాశమంతను బాటలలో, కోటలలో నాటండి ప్రజల్లారా.. వేటాడండి తమస్సును.."అనాదిగా సాగుతోంది - అనంత సంగ్రామం / అనాథునికీ ఆ గర్భశ్రీనాథునికీ మధ్య". ఉన్నదాన్ని వున్న వాళ్లందరిలో పంచి / ఉన్నంతలో అందరం కలిసి భోంచేసి"...గతాన్ని కాదనలేను - వర్తమానం వద్దనబోను / భవిష్యత్తు వదులుకోబోను %-% కాలం నాకంఠమాల"... హింసాయుద్ధం ఔట్ డేటెడ్ అని నేనంటాను / శాంతి ఒక్కటే మానవ జాతికి సిరియగు సొల్యేషన్"... అంటూ చైతన్యదీప్తిని నింపారు. 1987 నవంబరు 5 న దాశరథి మరణించారు.

# భారతీయులే టార్గెట్

న్యూఢిల్లీ

కెనడాలో ప్రభుత్వం మారినా, ప్రధాని మారినా భారత వ్యతిరేక విధానాల్లో ఏ మార్పూ రాలేదు. భారతీయుల వీసాలను తిరస్కరించటమే లక్ష్యంగా ఆ దేశం వలస, ఆశ్రయ చట్టానికి సవరణలు ప్రతిపాదించటమే అందుకు ఉదాహ రణగా నిలుస్తోంది. కెనడా ప్రభుత్వం ఇటీవల ఆ దేశ ఇమిగ్రేషన్ డిపార్ట్‌మెంట్‌కు మరిన్ని అధికారాలు కట్టబెట్టేలా చట్ట సవరణకు అనుమతి ఇచ్చినట్టు సీబీసీ న్యూస్ సంస్థ వెల్లడించింది. ఇమిగ్రేషన్, రిఫ్యూజీ అండ్ సిటిజన్‌షిప్ కెనడా (ఐఆర్‌సీసీ), కెనడా బోర్డర్ సర్వీస్ ఏజెన్సీ (సీబీఎస్‌ఏ) నుంచి సేకరించిన పత్రాలను విశ్లేషించి సీబీసీ న్యూస్ ఈ వివరాలు వెల్లడించింది. దీని ప్రకారం తాత్కాలిక నివాస వీసాల (టీఆర్‌వీ)ను గంపగుత్తగా తిరస్కరించేందుకు ఇమిగ్రేషన్ విభాగానికి అధికారాలు దఖలుపడేలా చట్టసవరణ ప్రతిపాదించారు. ఇందులో ముఖ్యంగా భారత్, బంగ్లాదేశ్ పౌరులనే టార్గెట్ చేస్తూ ఈ మార్పులు ప్రతిపాదించారని సీబీసీ కథనంలో పేర్కొంది. ఎవరిదైనా వీసా తిరస్కరించాలంటే దానిపై ప్రత్యేకంగా విచారణ జరిపి, దుర్వినియోగం అయ్యిందని తెలితే చర్యలు తీసుకుంటారు. కానీ, ఇకపై ఒక్కో కేసును కాకుండా మూకుమ్మడిగా వీసాలను




తిరస్కరించేందుకు ఈ మార్పులు చేస్తున్నట్లు చెబుతున్నారు. కెనడా ప్రభుత్వం ఈ ఏడాది ఆగస్టులో భారతీయ విద్యార్థుల నుంచి వచ్చిన వీసా దరఖాస్తుల్లో 74 శాతం దరఖాస్తులను తిరస్కరించిందని రిపోర్టులు చెబుతున్నాయి. అదే నెలలో చైనా నుంచి వచ్చిన విద్యార్థి వీసాల్లో 24 శాతం మాత్రమే తిరస్కరణకు గురయ్యాయి. 2023 ఆగస్టులో భారతీయ విద్యార్థి వీసాల తిరస్కరణ రేటు 32 శాతం మాత్రమే.

పెరుగుతున్న ఆశ్రయ దరఖాస్తులు

కొన్నేళ్లుగా భారత్ నుంచి కెనడాల్లో ఆశ్రయం కోసం దరఖాస్తులు పెరుగుతున్నాయి. 2024లో అంతర్జాతీయ విద్యార్థుల నుంచి కెనడాకు 20,245 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో భారత్, నైజీరియా నుంచే అధికంగా ఉన్నాయి. 2023 మేలో భారత్ నుంచి ఆశ్రయం కోరుతూ వచ్చిన విద్యార్థుల దరఖాస్తులు 500 వరకు ఉండగా, 2024 జూలై నాటికి నెలకు 2,000లకు పెరిగాయి. వీటికి అడ్డుకట్ట వేసే లక్ష్యంతో ఇమిగ్రేషన్ చట్టంలో సవరణలు ప్రతిపాదించినట్టు సీబీసీ పేర్కొంది. కెనడా నిర్ణయంపై వలసల హక్కుల సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తంచేశాయి. కెనడా ప్రభుత్వం తన ప్రయత్నాలను మానుకోవాలని దాదాపు 300 సంఘాలు విజ్ఞప్తి చేశాయి. చట్ట సవరణ అమలైతే ప్రస్తుతం అమెరికా నుంచి విదేశీయులను గెంటివేస్తున్నట్టుగానే కెనడా నుంచి కూడా విదేశీయులను మూకుమ్మడిగా గెంటేస్తారని ఇమిగ్రేషన్ న్యాయవాదులు ఆందోళన వ్యక్తంచేశారు.

# రేపే బిహార్ తొలి పరీక్ష

న్యూఢిల్లీ

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలి దశ ప్రచార ఘట్టానికి తెరపడింది. తొలి దశలో భాగంగా గురువారం 121 నియోజకవర్గాల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ మేరకు ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తిచేసింది. తొలి దశ ఎన్నికలు జరిగే స్థానాల్లో మంగళవారం సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగిసింది. చివరిరోజు ఇటు ఎన్డీయే, అటు మహాగఠ్‌బంధన్ అగ్రనేతలు సుడిగాలి పర్యటనలతో హోరెత్తించారు. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, బీజేపీ ముఖ్య నేతలు ఎన్డీయే తరఫున... ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మహా కూటమి తరఫున చివరి అస్త్రాలను సంధించారు. తేజస్వీ యాదవ్ '10 లక్షల ఉద్యోగాల' హామీతో యువతను ఆకట్టుకునే ప్రయత్నం చేయగా, నితీశ్ కుమార్ తనదైన శైలిలో జంగిల్‌రాజ్‌ను గుర్తుచేస్తూ లాలూ ప్రసాద్ యాదవ్ పాలనపై విమర్శలు గుప్పించారు. తలరాతను నిర్ణయించనున్న తొలి దశ బిహార్ ఎన్నికల్లో పార్టీల భవితవ్యాన్ని తొలి దశ ఎన్నికలే నిర్ణయించనున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఎందుకంటే ఈ 121 స్థానాల్లోనే ఆర్జేడీ, జేడీ(యూ) బలాబలాలు పరీక్షకు నిలవనున్నాయి. ఆర్జేడీ తన 'ముస్లిం%-%యాదవ్' సమీకరణాన్ని పటిష్టం చేసుకుందో లేక నితీశ్ కుమార్ తన 'ఈబీసీ, మహాదళిత్' ఓటు బ్యాంకును నిలబెట్టుకున్నారో లేదో మొదటి దశ ఎన్నికలే స్పష్టం చేస్తాయి.

**అందరి కళ్లూ చిరాగ్‌పైనే**

ఈ ఎన్నికల్లో ఫలితాలను తారుమారు చేయగల ఏకైక అంశం 'చిరాగ్ ఫ్యాక్టర్'. ఎన్డీయే నుంచి బయటకు వచ్చి, ప్రధాని నరేంద్ర మోదీకి జై కొడుతూనే సీఎం నితీశ్ కుమార్‌ను టార్గెట్ చేస్తున్న చిరాగ్ పాశ్వాన్(ఎల్‌జేపీ%-%రామ్ విలాస్).. ఈ తొలి దశలో అత్యంత కీలకంగా మారారు. జేడీ(యూ) పోటీ చేస్తున్న దాదాపు అన్ని స్థానాల్లో ఎల్‌జేపీ%-%రామ్ విలాస్ తమ అభ్యర్థులను నిలబెట్టింది. ఈ అభ్యర్థులు జేడీ(యూ) ఓటు బ్యాంకును భారీగా చీల్చే అవకాశం కనిపిస్తోంది. ఈ ఓట్ల చీలిక నేరుగా మహాగఠ్‌బంధన్ అభ్యర్థుల గెలుపునకు దారితీస్తుందని విశ్లేషకుల అంచనా.

**పోటాపోటీ ఇక్కడే**

తొలి దశలో నితీశ్ కేబినెట్‌లోని 8 మంది మంత్రులతో




సహా పలువురు ఉద్దండుల భవితవ్యం తేలనుంది.

? ఇమామ్‌గంజ్: మాజీ సీఎం జితన్‌రామ్ మాంఝీ (హిందూస్తానీ అవామ్ మోర్చా) భవితవ్యాన్ని తేల్చనున్న ప్రతిష్టాత్మక స్థానం.

జముయి: అంతర్జాతీయ షూటర్ శ్రేయసి సింగ్ (బీజేపీ) రాజకీయ అరంగేట్రం చేస్తున్న స్థానం.

గయా టౌన్: బీజేపీ కంచుకోటలో మంత్రి ప్రేమ్ కుమార్ మరోసారి బరిలో ఉన్నారు.

బాంకా: మంత్రి రామ్ నారాయణ్ మండల్ (బీజేపీ), మాజీ మంత్రి జైప్రకాశ్ నారాయణ్ యాదవ్ (ఆర్జేడీ) మధ్య ముఖాముఖి పోరు.

**ప్రభావిత అంశాలు**

ఈ ఎన్నికల మొత్తంలో రాజకీయ చర్చను నిర్దేశించిన ఏకైక అంశం ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల సృష్టి. తాము అధికారంలోకి వస్తే 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూ తొలి కేబినెట్ సమావేశంలోనే నిర్ణయం తీసుకుంటామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ప్రకటించడం కులాలకు అతీతంగా యువతను ఆకర్శిస్తోంది.

15 ఏళ్ల నితీశ్ కుమార్ పరిపాలనపై ప్రజల్లో సహజంగానే కొంత వ్యతిరేకత కనిపిస్తోంది. దీన్ని తమకు అనుకూలంగా మలచుకోవడానికి విపక్ష కూటమి తీవ్రంగా యత్నించింది.

ఎన్డీయేకు ప్రధాని నరేంద్ర మోదీ చరిష్మాయే అతిపెద్ద బలం. నితీశ్‌పై ఉన్న వ్యతిరేకతను మోదీ ఇమేజ్‌తో అధిగమించాలని బీజేపీ వ్యూహరచన చేసింది.

నితీశ్ కుమార్ తన ప్రచారంలో ప్రధానంగా అభివృద్ధి, శాంతి భద్రతల గురించే ప్రస్తావించారు. రాష్ట్రానికి 'జంగిల్‌రాజ్' నుంచి విముక్తి కల్పించానని చెప్పారు. ప్రతి గ్రామానికీ విద్యుత్, రోడ్లు, తాగునీరు వంటి సదుపాయాలు కల్పించానని గుర్తుచేశారు. నితీశ్ కుమార్ 'అభివృద్ధి' ప్రచారాన్ని తిప్పికొట్టడానికి ప్రతిపక్షాలు ప్రాధాన్యం ఇచ్చాయి. రాష్ట్రంలోనే పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు ఉంటే బిహార్ బిడ్డలు ఇతర రాష్ట్రాలకు ఎందుకు వలస వెళ్తున్నారని ప్రశ్నించాయి.

## కార్తీక పౌర్ణమి రోజున ఆకాశంలో అద్భుత దృశ్యం..

# కనువిందు చేయనున్న బీవర్ సూపర్ మూన్!

ఖగోళప్రియులకు వింతలను వీక్షించాలని భావించే వారికి గుడ్‌న్యూస్. కార్తీక పౌర్ణమి రోజున ఆకాశంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతం కానున్నది. అంటే నవంబర్ 5న ఆకాశంలో చంద్రుడు సాధారణం కంటే పెద్దగా, మరింత ప్రకాశవంతంగా కనిపించనున్నాడు. దీన్నే బీవర్ సూపర్ మూన్‌గానూ పిలుస్తారు. ఈ సూపర్ అరుదైన ఖగోళ దృగ్విషయం కాగా.. పౌర్ణమి సమయంలో చంద్రుడు తన కక్ష్యలో తిరుగుతూ భూమికి అత్యంత దగ్గరగా చేరడంతో ఈ అద్భుతం దృశ్యం ఏర్పడుతుంది. గతంలో ఇలాంటి అదృశ్యం చైనాలోని చెంగ్డులోని లాంగ్‌క్వాన్ పరత్వ ప్రాంతంలో ఈ దృశ్యం కనిపించింది. ఈ సారి భూమికి చంద్రుడు మరింత దగ్గరగా ఉంటాడు. చల్లని శరదృతువు రాత్రిలో మరింత ప్రకాశవంతంగా ప్రకాశిస్తాడు. ఈ సూపర్‌మూన్ ఈ ఏడాదిలో ఏర్పడనున్న మూడు సూపర్‌మూన్‌లో రెండోది. ఉత్తర అమెరికాలోని స్థానిక తెగల నుంచి బీవర్ సూపర్ మూన్‌గా పేరు వచ్చింది. బీవర్లు శీతాకాలంలో గుహలను నిర్మించే, నదులు గడ్డకట్టే ముందు వేటగాళ్లు ఉచ్చులు వేసే సీజన్‌ను ఇది



సూచిస్తుంది. చంద్రుడు భూమి చుట్టూ తిరిగే కక్ష్య పూర్తిగా వృత్తాకారంలో ఉండదు. కానీ, కక్ష్యలో తిరిగే సమయంలో భూమికి చంద్రుడు దగ్గరగా, దూరంగా వెళ్తుంటాడు. పౌర్ణమి రోజున చంద్రుడు తన కక్ష్యలో భూమికి దగ్గరగా వచ్చిన దృష్యాన్ని సూపర్ మూన్‌గా పిలుస్తారు. ఈ సమయంలో చంద్రుడు భూమి నుండి దాదాపు 3,57,000 కిలోమీటర్ల దూరంలో ఉంటాడు. ఈ కారణంగా ఇది సాధారణ పౌర్ణమి కంటే ఏడుశాతం పెద్దగా ఉంటుంది. అలాగే, 16శాతం ఎక్కువ చంద్రుడు ప్రకాశవంతంగా కనిపిస్తాడు. చంద్రుడు చేరుకున్న సమయంలో భూమి చుట్టూ దీర్ఘవృత్తాకార కక్ష్యకు దగ్గరగా ఉన్న పెరిజీ దగ్గర ఉన్నప్పుడు సూపర్‌మూన్ సంభవిస్తుంది. శాస్త్రీయ భాషలో దీన్ని పెరిజీ పౌర్ణమిగా పిలుస్తారు. కానీ, ప్రతి సూపర్‌మూన్ ఒకేలా ఉండదు. చంద్రుడు రాత్రంతా ప్రకాశవంతమైన రాశిచక్రం నక్షత్రరాశి వృషభంలో ఉంటాడు. ప్రకాశవంతమైన కాంతి సమీపంలోని నక్షత్రాలను అస్పష్టంగా చేస్తుంది. కానీ, టెలిస్కోప్ ద్వారా చంద్రుడిని చూస్తే నీరింజ, ఎరుపు నక్షత్రం ఆల్డెబరాన్‌ను చూడొచ్చు. ఇది భూమి నుంచి 65 కాంతి సంవత్సరాల దూరంలో ఉంటుంది. చంద్రుడు, ఆల్డెబరాన్ మధ్య ప్లీయేడ్స్ ఉంది. ప్లీయేడ్స్‌ను సెవెన్ సిస్టర్స్‌గా పిలుస్తారు. ఇది బిగ్ డిప్పర్‌ను పోలి ఉండే మెరిసే నక్షత్ర సమూహం. ఇది భూమి నుంచి 330 కాంతి సంవత్సరాల దూరంలో ఉంటుంది. బీవర్ మూన్‌ను చూసేందుకు ప్రత్యేక పరికరాలు అవసరం లేదు. ఆకాశం వైపుగా చూస్తే సరిపోతుంది. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 6.49 గంటలకు పూర్ణచంద్రుడు దర్శనమిస్తాడు.

## రికార్డు స్థాయి విజయం తథ్యం

న్యూఢిల్లీ

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూటమికి ఈసారి రికార్డు స్థాయి విజయం కట్టబెట్టాలని ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టంచేశారు. గత 20 ఏళ్లలో ఏన్నడూ లేనట్టి అద్భుతమైన విజయం ఈ ఎన్నికల్లో సాధించబోతున్నామని చెప్పారు. జంగిల్‌రాజ్ మనుషులకు ఘోరమైన పరాభవం తప్పదని పునరుద్ఘాటించారు. ఇద్దరు యువరాజులు రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్ రాష్ట్రమంతటా తిరుగుతూ ప్రజల మద్దతు పొందడానికి తంటాలు పడుతున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీ నుంచి వచ్చిన యువరాజు ఛఠ్ పూజలను అవమానించాడని మండిపడ్డారు. ప్రధాని మోదీ మంగళవారం బిహార్ బీజేపీ మహిళా కార్యకర్తలతో నమో యాప్ ద్వారా వర్చువ ల్‌గా సమావేశమయ్యారు. పార్టీ విజయం కోసం మహిళా కార్యకర్తలు కష్టపడి పని చేసు న్నారని ప్రశంసించారు. బిహార్‌లో ఇటీవల పలు బహిరంగ సభల్లో పాల్గొన్నా నని, మహి ళలు అత్యధికంగా హాజరయ్యారని చెప్పారు. ఒక సభకు మించి మరో సభ జరిగిందన్నారు. ఎన్డీయేకు మహిళల ఆదరణ మరింత పెరిగిందని సంతోషం వ్యక్తంచేశారు. ఎన్నికల్లో ఎన్డీయే విజయం పట్ల తనకు ఎలాంటి అనుమానాలు లేవన్నారు. ఎవరూ ఊహించలేని భారీ విజయం సాధించబోతున్నామని తేల్చి చెప్పారు. రాష్ట్రంలో పేదలు, దళితులు, మహా దళితులు, వెనుకబడిన తరగతులు, అత్యంత వెనుకబడిన తరగతులు.. ఇలా అన్ని వర్గాల ప్రజలు బీజేపీని ఆదరిస్తున్నారని మోదీ పేర్కొన్నారు. మహిళల సాధికారతకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. వారి జీవనం మరింత సులభతరంగా మారేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సుపరిపాలన, చట్టబద్ధమైన పాలన అమల్లో ఉన్నప్పుడే మహిళలు అభివృద్ధి సాధించడానికి అవకాశాలు ఉంటాయని వివరించారు. ఎన్డీయే పాలనలో ఆడబిడ్డల ప్రగతికి పెద్దపీట వేశామన్నారు. బిహార్ మహిళలు నేడు స్వయం ఉపాధి పొందడంతో పాటు ఇతరులకు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగారని ప్రశంసల వర్షం కురిపించారు.

## ప్రధానిది నకిలీ డిగ్రీ



ఔరంగాబాద్

విద్య, ఉద్యోగం, ఆరోగ్యం వంటి ముఖ్యమైన సమస్యల నుంచి యువత దృష్టి మళ్లించడానికి ప్రధాని నరేంద్రమోదీ ప్రయత్నిస్తున్నారని లోక్‌సభ విపక్షనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. యువత నిరంతరం సామాజిక మాధ్యమాల్లో రీల్స్ చేసుకుంటుంటే కీలక సమస్యలపై నిలదీయరనే ఉద్దేశంతోనే ఆయన దీన్ని ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లో తొలిదశ ఎన్నికల ప్రచారానికి చివరిరోజైన మంగళవారం రాహుల్.. ఔరంగాబాద్, గయాజీలలో ప్రచార సభల్లో పాల్గొని ప్రసంగించారు. "రీల్స్‌కు బానిసలై యువతీయువకులు ఇన్‌స్టాగ్రాం, ఫేస్‌బుక్‌లలో గడపాలని మోదీ కోరుకుంటున్నారు. 21వ శతాబ్దంలో ఇదొక కొత్త మత్తు. ప్రభుత్వాన్ని జవాబుదారీగా చేయకుండా యువత ఆలోచనల్ని పక్కదారి పట్టించే ఎత్తుగడ. మోదీది నకిలీ డిగ్రీ. అందుకే విద్యారంగంపై ఆయన అనాసక్తితో ఉంటారు. నలంద విశ్వవిద్యాలయం గొప్పతనం ఆయనకు తెలియదు" అని చెప్పారు.

**ఓట్లచోరీతో అశాంతికి ఆజ్యం**

"మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షా కలిసి బిహార్‌లో ఓటుచోరీకి పాల్పడుతున్నారు. ఎన్నికల్లో ఓటమి తప్పదని వారికి తెలుసు. కాంగ్రెస్–ఆర్జేడీ గానీ అధికారంలోకి వస్తే ఆటవిక రాజ్యం మళ్లీ వస్తుందని మోదీ చెబుతారు. నిజానికి ఓట్లచోరీ ద్వారా అశాంతిని ప్రోత్సహిస్తున్నదే ఆయన" అని రాహుల్ విమర్శించారు.

**మీరు కోరుకుంటున్న భవిష్యత్తు ఇదేనా?**

"నీతీశ్ గత 20 ఏళ్లుగా ప్రభుత్వాన్ని నడుపుతున్నా బిహార్ అభివృద్ధి చెందట్లేదు. నేను కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, అసోం, జమ్మూ కశ్మీర్, లద్దాఖ్ ఇలా ఎక్కడికి వెళ్లినా అక్కడ బిహార్ యువతను గమనిస్తున్నాను. మీరందరూ కష్టపడి పనిచేస్తారు. భారీ భవనాలు, వంతెనలు, సొరంగాలను నిర్మించేది బిహార్ యువతే. ఎక్కడికి వెళ్లినా మీరు కార్మికులుగానే పనిచేయాలి. మీరు కోరుకుంటున్న భవిష్యత్తు ఇదేనా? జీవితాంతం శ్రమతోనే గడపాలనుకుంటున్నారా?" అని యువతను రాహుల్ ప్రశ్నించారు.

## తూటాకు తూటాతోనే జవాబు

దర్భంగా, మోతీహారి: భారత్‌పై మళ్లీ దుస్సాహసానికి ఒడిగడితే తూటాకు తూటాతోనే సమాధానమిస్తామని పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టంచేశారు. బిహార్‌లో ప్రతిపాదిత రక్షణరంగ పరిశ్రమల నడవాలో తయారయ్యే పేలుడు పదార్థాలనే ఆ ఉగ్రవాదులపై వాడతామని చెప్పారు. పహల్గాంలో పౌరుల ప్రాణాలు బలిగొన్న ముష్కరులకు వారి నేలపైనే మన సైన్యం దీటైన జవాబు ఇచ్చిందని గుర్తుచేశారు. మంగళవారం బిహార్‌లోని దర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రచార సభల్లో ఆయన ప్రసంగించారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ కుమారుడు తేజస్వి సీఎం కాలేరని, కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తనయుడు రాహుల్ పీఎం కాబోరని చెప్పారు. ఓటు ఎవరికి వేయాలనే విషయంలో బిహార్ ఓటర్లు తప్పుచేస్తే హత్యలు, లూటీలు, అపహరణలు, బెదిరింపులు నిత్యకృత్యమవుతాయని హెచ్చరించారు. ప్రధాని మోదీని, ఆయన తల్లిని ఆర్జేడీ–కాంగ్రెస్ అవమానించిందని, ఎన్నికల్లో బిహార్ ప్రజలు దీనికి ప్రతీకారం తీర్చుకుంటారని చెప్పారు. ఆటవిక పాలన తిరిగి రావద్దంటే ఎన్డీయే కూటమిని గెలిపించాలని కోరారు. ఇటీవల బిహార్ ప్రభుత్వం మహిళల ఖాతాల్లో జమచేసిన రూ.10వేలను ఉపసంహరించుకోవాలని ఆర్జేడీ నేతలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. ఆ సొమ్మును ఆర్జేడీ నేతలు దోచుకోవాలని చూస్తున్నారని, లాలూ తాతలు దిగొచ్చినా అది సాధ్యం కాదని చెప్పారు. ఆర్జేడీ పాలనలో బిహార్ ఎలా రక్తసిక్తమైందో గుర్తుచేసుకోవాలన్నారు. అక్రమ వలసదారుల్ని రక్షించేందుకు రాహుల్‌గాంధీ ఎన్ని సభలు నిర్వహించినా తాము మాత్రం వారిని తరిమికొట్టడం ఖాయమని తేల్చిచెప్పారు.

**ఎన్డీయేతోనే బిహార్ అభివృద్ధి : రాజ్‌నాథ్**

ఎన్డీయే పాలనలోనే బిహార్ అభివృద్ధి బాటలో నడుస్తుందని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. వైశాలి జిల్లాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడారు. ఆర్జేడీ నేతలు తప్పుడు హామీలతో ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడానికి కావాల్సిన డబ్బు ఎక్కడినుంచి వస్తుందని ప్రశ్నించారు.

**పేదల హక్కుల్ని దోచుకుని భారీ వాగ్దానాలు చేస్తున్నారు: యోగి**

సమస్తీపుర్: బిహార్‌కు ఏదేదో చేసేస్తామని పెద్దపెద్ద వాగ్దానాలు చేస్తున్నవారు 20 ఏళ్ల క్రితం యువత ఉద్యోగాలను దోచుకుని, పేదల హక్కుల్ని లాక్కొన్నారని, ఆటవిక రాజ్యం తెచ్చారని యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విమర్శించారు.

# కుమ్మక్కయ్యారు

-మొదటిపేజీ తరువాయి

"మీ గూడుపుఠాణీ ఏంది? ఈ ఎన్నికల్లో మీరు ఆత్మహత్య చేసుకొని బీఆర్ఎసను గెలిపించాలని కుట్ర చేస్తలేరా? ఎందుకంటే రేపు బీఆర్ఎస్ బీజేపీలో విలీనమవుతుంది. ఇదీ నేను చెప్పలేదు. కేటీఆర్ సొంత చెల్లెలుచెప్పింది. విలీనానికి తాను ఒప్పుకోలేదు కాబట్టే పార్టీలో నుంచి బయటకు వెళ్లగొట్టారని చెబుతోంది. కారు స్టీరింగ్ మోదీ చేతిలో ఉంది" అని ముఖ్యమంత్రి అన్నారు. మంగళవారం రాత్రి ఆయన జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌తో కలిసి రహమత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్ నుంచి రోడ్డు షో నిర్వహించారు. శ్రీరామ్‌నగర్ క్రాస్‌రోడ్డు కార్నర్ మీటింగ్‌లో ప్రసంగించారు. "గతంలో రాష్ట్రంలో పర్యటనకు వచ్చినపుడల్లా మోదీ, అమిత్‌షాలు కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎసకు ఏటీఎంగా మారిందని, లక్షల కోట్లు కొల్లగొట్టారని చెప్పారు. కాళేశ్వరం కట్టడం, కూలడం మూడేళ్లలో జరిగిపోయింది. లక్ష కోట్లు గోదావరిలో కలిసిపోయాయి. దాని మీద వేసిన జ్యూడిషియల్ కమిషన్ కేసీఆర్, హరీశ్‌లు దోషులని, వారిపై చర్యలు తీసుకోవాలని నివేదికిస్తే ఆ విషయాన్ని అసెంబ్లీలో చర్చించి సీబీఐకి కేసు అప్పగించాం. సెప్టెంబరు ఒకటిన కేసును కేంద్రం చేతిలో పెట్టాం. అంతకుముందు కిషన్‌రెడ్డి కాళేశ్వరం కేసు మాకివ్వండి, సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో తండ్రీకొడుకులను చంచల్‌గూడ జైలుకు పంపిస్తామన్నారు. సీబీఐకి ఇచ్చిన తర్వాత ఎందుకు అరెస్టు చేయట్లేదు?" అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

**సాంప్రదాయన్ని తుంగలో తొక్కిందే బీఆర్ఎస్**

ఎవ్వరైనా ఎమ్మెల్యే చనిపోతే ఆ కుటుంబానికి ఏకగ్రీవం ఇచ్చే సంప్రదాయన్ని తుంగలో తొక్కి ఉప ఎన్నిక తీసుకొచ్చిందే బీఆర్ఎస్ అని రేవంత్‌రెడ్డి అన్నారు. "పాలేరులో రాంరెడ్డి వెంకట్‌రెడ్డి, నారాయణ్‌ఖేడ్‌లోకృష్ణారెడ్డి చనిపోయినపుడు వాళ్ల కుటుంబ సభ్యులకు టికెట్ ఇస్తే కేసీఆర్ వారికి వ్యతిరేకంగా అభ్యర్థులను నిలిపి ఓడించలేదా? తండ్రీ కొడుకులను అడుగుతున్నా? నాడు మీకో నీతి, ఈనాడు మాకో నీతా?" అని ప్రశ్నించారు. "మీ జాతికి నీతి ఉందా? ఉంటే ఆనాడు పీజేఆర్ మీద పోటీ పెట్టిన్నందుకు ఎస్పీహిల్స్ కాలనీలో ముక్కు నేలకు రాయాలి. ఇక్కడి ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాత ఓట్లు అడగాలి" అన్నారు. పీజేఆర్ కుటుంబాన్ని ఏకగ్రీవం చేసేందుకు ఆనాడు చంద్రబాబు ప్రయత్నిస్తే కేసీఆర్ పోటీ పెట్టారని చెప్పారు. ఆడబిడ్డను ఆదుకోండి. కన్నీటిని తుడవాలని చెబుతున్న కేటీఆర్



తండ్రి ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని సొంత చెల్లెల్ని ఇంట్లో నుంచి గెంటేశాడన్నారు. నీచుడు, దుర్మార్గుడు, లాలూచీ ఉన్నోడు ఎవ్వడైనా ఉన్నడంటే తనేనన్నారు. "తెలంగాణను తండ్రి దోచుకున్న ఆస్తిలో చారానా వాటా సొంత చెల్లెలుకు ఇస్తే తిడుతుందా? ఇయనే మహిళా సెంటిమెంట్ గురించి మాట్లాడుతున్నారు" అని దుయ్యబట్టారు. "ఇంట్లో ఆడబిడ్డను చూసుకోలేదు. రాష్ట్రంలో రెండు కోట్ల మంది ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే ఓర్వలేరు" అని వ్యాఖ్యానించారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఉచిత బస్సు ప్రయాణం ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. తెలంగాణ ఆడబిడ్డలు గజ్వేల్‌లో ఫామ్‌హౌస్ అడిగారా? జన్వాడలో రెండు ఎకరాలు అడిగారా? పేదలకు పదేళ్లలో రేషన్‌కార్డు ఎందుకు ఇవ్వలేదు? సన్నబియ్యం, ఉచిత కరెంటు, ఉచిత బస్సు రద్దు చేయనికి బీఆర్ఎసను గెలిపించాలా? అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

**ఆ చెత్తనా కొడుకే పదేళ్లు మున్సిపల్ మంత్రి**

కేటీఆర్ గల్లీలకు వచ్చి ఇక్కడ చెత్త ఏంది? మట్టి ఏందీ అంటున్నారని, ఆ చెత్తనా కొడుకే పదేళ్లు మున్సిపల్ మంత్రిగా ఉన్నారని ముఖ్యమంత్రి ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ సర్వ దరిద్రాలకు, సర్వ రోగాలకు వాడే కారణం కాదా? అని ప్రశ్నించారు. కేటీఆర్‌ను మున్సిపల్ చెత్తకుండీదగ్గర ఒక రోజంతా కట్టేస్తే తెలుస్తుందని అన్నారు. "బలిసి బెంజి కార్లలో తిరిగిండు, కారు షెడ్డుకు పోగానే బిల్లా, రంగాలు ఆటోలో గల్లీలు తిరిగి ఏ ఇల్లు కొల్లగొడదామా? అని చూస్తున్నారు" అని వ్యాఖ్యానించారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్, మున్సిపల్ మంత్రిగా కేటీఆర్ హైదరాబాద్‌కు ఏం తెచ్చారో చెప్పాలని అడిగారు. "శిల్పారామం కాంగ్రెస్ హయాంలో కట్టిస్తే ఈ సన్నాసి పోయి సెల్ఫీలు దిగుతుండు. హైటెక్ సిటీ మేము కడితే ఇదీ చూడుర్రంటూ బొమ్మలు దిగుతుండు. బొమ్మలు దిగనికి ఉన్నవా? పదేళ్లు మంత్రిగా ఏమీ తేకుండా గాడిద పళ్లు తోమినవా? మేం హైటెక్ సిటీ కడితే, ఔటర్ రింగ్ రోడ్డు వేస్తే, మెట్రో రైలు తీసుకొస్తే, అంతర్జాతీయ విమానాశ్రయం కడితే, ఐటీ, ఫార్మా కంపెనీలు తీసుకొస్తే కేసీఆర్, కేటీఆర్, హరీశ్ ఏం తెచ్చారు? జన్వాడలో వంద ఎకరాల్లో కేటీఆర్, గజ్వేల్‌లో వెయ్యి ఎకరాలో కేసీఆర్ ఫామ్‌హౌజ్ కట్టుకుండ్రు. మెయినాబాద్‌లో 50 ఎకరాల్లో హరీశ్‌రావు ఫామ్‌హౌజ్ కట్టుకుండు. కవిత శంకర్‌పల్లి దగ్గర ఫామ్‌హౌజ్‌లు కట్టుకున్నారు. ఇవన్నీ అబద్ధమని కేటీఆర్‌ను చెప్పమనండి.. ఎక్కడ్నుంచి వచ్చింది ఈ సొమ్ము? రబ్బరు చెప్పులు లేనోళ్లకు వందల ఎకరాల్లో ఫామ్‌హౌజ్‌లు ఎవ్వనయ్య జాగీరు? ఏడికెళ్ళి సంపాదించిర్రు?" అని ప్రశ్నించారు.


# టైగర్ రిజర్వ్ అడ్డంకి లేనట్టే!

మహబూబ్‌నగర్

పర్యావరణానికి, జంతుజాలానికి, టైగర్ రిజర్వ్ సమతుల్యతకు ఎలాంటి ఆటంకాలూ లేకుండానే శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్‌ను పూర్తిచేయవచ్చని ప్రభుత్వం నియమించిన నిపుణులు చెబుతున్నారు. రెండేళ్ల వ్యవధిలో ప్రాజెక్టును పూర్తిచేయవచ్చని వారు పేర్కొంటున్నారు. ఈ టన్నెల్‌ను ప్రారంభించినప్పుడు టీబీఎం (టన్నెల్ బోరింగ్ మిషన్) పద్ధతిలో చేపట్టిన సంగతి తెలిసిందే. ఏళ్ల తరబడి పనులు నిలిచిపోవడం, భూపొరల్లో వచ్చిన మార్పుల కారణంగా ఈ ఏడాది పనులు పునఃప్రారంభించిన సమయంలో టన్నెల్ కూలిపోయి ఎనిమిది మంది కార్మికులు చనిపోయారు. టీబీఎం కూడా పూర్తిగా ధ్వంసమైంది. మిగిలిన 9 కిలోమీటర్లనూ పూర్తిచేస్తే 3 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించడంతో పాటు.. పైసా ఖర్చు లేకుండా 30 టీఎంసీల వరకూ నీటిని తీసుకోవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. కానీ.. టీబీఎం పద్ధతిలో టన్నెల్ పూర్తిచేయడానికి వీలు లేదు కాబట్టి.. డీబీఎం (డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్) పద్ధతిలో చేయాలని నిర్ణయించింది. అయితే టన్నెల్ ఉన్న ప్రాంతం మొత్తం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో ఉండటం, భూ పొరల్లో మార్పుల వల్ల షీర్ జోన్లు ఇంకా ఎక్కడెక్కడ ఉన్నాయో తెలియకపోవడంతో.. దేశంలోనే తొలిసారి హెలీబార్న్ ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ విధానం ద్వారా మినరల్స్, షీర్ జోన్స్, వాటర్ బాడీస్ ఎక్కడున్నాయో తెలుసుకోవడానికి సర్వే చేపట్టింది. సోమవారం నాగర్‌కర్నూలు జిల్లా మన్నెవారిపల్లి ఔట్‌లెట్ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి సర్వేను పరిశీలించారు. సర్వే నివేదిక అందిన తర్వాత ప్రభుత్వం ఏ విధంగా టన్నెల్ నిర్మాణాన్ని కొనసాగిస్తుంది? అనే ఆసక్తి అందరిలో కలుగుతోంది. ఎందుకంటే.. ఆ ప్రాంతంలో టైగర్ రిజర్వ్ ఉండటం, గత టీబీఎం విధానంలో ఇన్‌లెట్ అండ్ ఔట్‌లెట్ మాత్రమే ఉండి ఆడిట్‌లు లేకపోవడంతో డీబీఎం పద్ధతిలో చేస్తే కొన్ని సవాళ్లు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి.

**అవేంటంటే..**

సాధారణంగా మైన్స్‌లో పేలుళ్లు జరిపినప్పుడు కనీసం 500 మీటర్ల వరకూ బ్లాస్టింగ్ వేవ్స్ ప్రసారం అవుతాయి. ఇది ఉపరితలంపై ఉన్న పర్యావరణానికి, జంతుజాలానికి ఇబ్బందులు కలిగించవచ్చు. అందునా ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాంతం పూర్తిగా అమ్రాబాద్ టైగర్



రిజర్వ్ పరిధిలో ఉన్న నేపథ్యంలో.. ఎలాంటి పర్యావరణ ఇబ్బందులు లేకుండా టన్నెల్ పూర్తికి న్యూ ఆస్ట్రెయిన్ టన్నెలింగ్ మెథడ్ (ఎన్ఏటీఎం)ను ఉపయోగించాలని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇందులో మకింగ్ తరలించడానికి ప్రస్తుతం ఉన్న కన్వేయర్ బెల్టు విధానాన్నే ఉపయోగిస్తారా? లేక ఒకటి రెండు చోట్ల ఆడిట్‌లు ఏర్పాటు చేస్తారా? అనే విషయంలో స్పష్టత రాలేదు. ఎన్ఏటీఎం పద్ధతిలో రెండు విధాలుగా మకింగ్ తరలించడానికి అవకాశం ఉంది. టన్నెల్ ప్రాంతంలో బ్లాస్టింగ్ పాత పద్ధతిలో కాకుండా కేవలం 4 మీటర్ల డయాలో వేవ్స్ వచ్చేలా బ్లాస్టింగ్ చేయడం ఒక పద్ధతి. ప్రస్తుతం ఉన్న టన్నెల్ చుట్టుకొలత 9.2 మీటర్లు కాగా.. డీబీఎం పద్ధతిలో గుర్రం డెక్క ఆకారంలో 10 మీటర్ల డయాలో చేపట్టనున్నారు. దీంతో.. అక్కడ బ్లాస్టింగ్ చేయడం వల్ల 400 మీటర్ల నుంచి 500 మీటర్ల పైన ఉన్న అటవీప్రాంతానికి, జంతుజాలానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని నిపుణులు అంటున్నారు. బ్లాస్టింగ్ తర్వాత మకింగ్ మొత్తం తీసివేసి వెంటనే స్టీల్ జాలీలను అమర్చి షార్ట్‌క్రీట్ వేసి, రాక్‌బోల్టులను అమర్చుతారు. బ్లాస్టింగ్‌కు సంబంధించి.. ఏప్రిల్‌లోనే ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్‌తో కమిటీ ఏర్పాటు చేసి ప్రణాళికలు తీసుకుంటున్నారు. అలాగే.. టన్నెల్ వెళ్తున్న మార్గంలో షీర్ జోన్లు, జలవనరులు ఉన్నట్లు సర్వేలో తేలితే.. తవ్వకం సమయంలో అలాంటి సున్నిత ప్రదేశాలు వచ్చినప్పుడు అలైన్‌మెంట్‌ను క్రాస్ సెక్షన్ చేసుకొని టన్నెల్ పూర్తిచేసేందుకు కసరత్తు చేస్తున్నారు.

**సర్వే నివేదిక ముఖ్యం..**

టన్నెల్ తవ్వకాన్ని పునఃప్రారంభించాలంటే ప్రస్తుతం చేపట్టిన హెలీబార్న్ ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ జియో ఫిజికల్ సర్వే నివేదిక చాలా ముఖ్యం. సర్వే సోమవారం ప్రారంభం కాగా వారంలో పూర్తి చేసి.. ఆ తర్వాత 15 రోజుల్లో 3డీ మ్యాపింగ్ నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నట్టు సమాచారం.

**3డీ మ్యాప్ రూపంలో సర్వే నివేదిక**

ప్రస్తుతం చేస్తున్న హెలీబార్న్ ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ జియో ఫిజికల్ సర్వేను వారంలో పూర్తిచేసి.. ఆ తర్వాత 15 రోజుల్లోగా నివేదికను పూర్తిగా 3డీ మ్యాప్ రూపంలో అందజేస్తాం. భూమి లోపల 500 మీటర్ల వరకూ మినరల్స్, షీర్ జోన్స్, వాటర్ బాడీస్ ఏమున్నాయి అనే విషయం ఈ సర్వేలో వెల్లడవుతుంది.

## ఇవి హైదరాబాద్ రక్షణకు సంబంధించిన ఎన్నికలు

-మొదటిపేజీ తరువాయి

కోకొల్లలుగా ఉండేవని, అయితే మజ్లిస్ పార్టీ వారిని బెదిరించి, దాడులు చేసి, మత కల్లోలాలు చేసి అక్కడ నుంచి పంపించి వేసిందని విమర్శించారు. ఖాళీ చేయని బస్తీల్లో దాడులు చేసి 300 మందిని హత్య చేసిన ఘనత మజ్లిస్ పార్టీకే ఉందన్నారు. అలాంటి మజ్లిస్ పార్టీకి మద్దతు పలకడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నేడు పోటీ పడుతున్నాయని చెప్పారు. కేటీఆర్, రేవంత్‌లు మజ్లిస్ పార్టీ ఒకే కుటుంబానికి చెందిన పార్టీలని, వాటికి బుద్ధి చెప్పాలన్నారు. 2014లో మజ్లిస్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థికి నేడు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని, ఈ చేతి గుర్తు వెనుక పతంగి గుర్తు ఉందని పేర్కొన్నారు. ఇక్కడ అభ్యర్థులు లేకపోవడంతో మజ్లిస్ పార్టీ వ్యక్తిని తీసుకొచ్చి కాంగ్రెస్ తరపున నిలబెట్టిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బంజారాహిల్స్‌లో పెద్దమ్మ గుడిని ధ్వంసం చేసిందని, మోహిదీపట్నం, ఎర్రగడ్డ ప్రాంతాల్లో ఒక వర్గం కోసం ఖబరస్తాన్‌కు స్థలాలు కేటాయించిందని, ఇది కేవలం మసీదు రాజకీయాల కోసమేనన్నారు. ఇది గూండాల పార్టీ, రౌడీల పార్టీ అని, ఇది ముస్లింలకు అండగా ఉండదని, గొడవలు మాత్రమే రేపుతుందని చెప్పారు. నిన్నటి వరకు బీఆర్ఎస్‌ను భుజాన వేసుకున్న మజ్లిస్ పార్టీకి ఇప్పుడు రేవంత్ ఎందుకు సపోర్ట్ చేస్తున్నాడని ప్రశ్నించారు. ఈ రెండు పార్టీలు చీకటి ఒప్పందాన్ని చేసుకున్నాయని, అందుకే ఇక్కడ హిందువులంతా ఐక్యతగా ఉండాలని కోరారు. హైదరాబాద్‌లో, రాష్ట్రంలో మార్పు రావాలంటే ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ అంతుచూస్తామని, భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి చెందాలంటే ప్రజలతో ఎల్లప్పుడూ ఉండే బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డిని గెలిపించాలని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను బొంద పెట్టాలన్నారు. ఈ రోడ్‌షోలో నిజామాబాద్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తా, మాజీ ఎమ్మెల్యే లక్ష్మయ్య, బీజేపీ అభ్యర్థి లంకెల దీపక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రాయదుర్గంలో డ్యుయిష్ బోర్స్ జీసీసీ

-మొదటిపేజీ తరువాయి

నిలిచి అన్ని రకాలుగా సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. తెలంగాణ విద్యార్థులకు జర్మన్ భాష నేర్పించాలని, ఇందుకోసం హైదరాబాద్‌లో జర్మనీ టీచర్లను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్ రంగాల్లో జర్మనీ కంపెనీలు పెట్టుబడులు పెట్టాలని కోరారు. కార్యక్రమంలో డ్యుయిష్ బోర్స్ సీఐవో/సీవోవో డాక్టర్ క్రిస్టోఫ్ బోమ్, అమితదేశాయ్ తదితరులు పాల్గొన్నారు. కాగా, హైదరాబాద్ ఫైనాన్షియల్ టెక్నాలజీ(ఫిన్‌టెక్)కి గ్లోబల్ కమాండ్ సెంటర్‌గా అభివృద్ధి చెందుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాయదుర్గంలో డ్యుయిష్ బోర్స్ జీసీసీని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు స్తంభంలా ఉన్న డ్యుయిష్ బోర్స్ హైదరాబాద్‌ను ఎంచుకోవడం అంతర్జాతీయ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రంలోని నైపుణ్యం కలిగిన మానవ వనరులపై ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. హైదరాబాద్‌ను ఇంక్యుబేషన్ హబ్‌గా మాత్రమే కాకుండా "గ్లోబల్ ఆవిష్కరణ పవర్‌హౌస"గా మార్చేందుకు ప్రత్యేక గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభిస్తామని వెల్లడించారు. మరోపక్క, కృత్రిమ మేధకు సంబంధించిన ఆవిష్కరణల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టడమే లక్ష్యంగా తెలంగాణ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేశామని మంత్రి శ్రీధర్‌బాబు మంగళవారం ప్రకటించారు. 2035 నాటికి ప్రపంచంలోని 20 అతి పెద్ద ఏఐ హబ్‌లలో తెలంగాణకు స్థానం కల్పించడమే ఈ హబ్ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.

**సీఎంతో అమెజాన్ వెబ్ సర్వీస్ ప్రతినిధుల భేటీ**

అమెజాన్ వెబ్ సర్వీస్ ప్రతిని?ధుల బృందం మంగళవారం సీఎం రేవంత్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయింది. తెలంగాణలో అమెజాన్ డేటా సెంటర్ పనులు, విస్తరణకు సంబంధించిన అంశాలను వారు ప్రస్తావంచగా.. పెట్టుబడుల విషయంలో ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయం ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. సమావేశంలో అమెజాన్ వెబ్ సర్వీస్ డేటా సెంటర్ గ్లోబల్ హెడ్ కెర్రీ పర్సన్, ఇన్ఫ్రా పబ్లిక్ పాలసీ డైరెక్టర్ విక్రమ్ శ్రీధరన్, అనురాగ్ కిల్నాని పాల్గొన్నారు.

**క్యూబా రాయబారితో మంత్రి శ్రీధర్ బాబు భేటీ**

ద్వైపాక్షిక సహకారం ద్వారా నైపుణ్యాలను పరస్పరం ఇచ్చిపుచ్చుకొని ఉమ్మడి పురోగతి వైపు అడుగులు వేద్దామంటూ క్యూబాకు మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు సచివాలయంలో మంగళవారం తనను కలిసిన క్యూబా రాయబారి జువాన్ కార్లోస్ మార్సన్ అగులేరా, ఫస్ట్ సెక్రటరీ మిక్కీ డియాజ్ పెరెజ్‌తో ఆయన మాట్లాడారు. తెలంగాణ-క్యూబా మధ్య సత్సంబంధాలను పెంపొందించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారికి చెప్పారు. తెలంగాణతో కలిసి పని చ్టేసందుకు ఆసక్తిగా ఉన్నామని క్యూబా రాయబారి ఈ సందర్భంగా పేర్కొన్నారు

## ఇది సర్కారా? రౌడీ దర్బారా..?

-మొదటిపేజీ తరువాయి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రాత్రి పార్టీ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా సోమాజిగూడలో భారీ రోడ్‌షోలో పాల్గొన్న ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. సీఎం రేవంత్‌రెడ్డి రూ.10 వేల కోట్ల ఫీజు బకాయిలు కట్టకుండా విజిలెన్స్ దాడులతో కాలేజీలను బెదిరిస్తుండటంతో విద్యార్థుల భవిష్యత్‌కు భరోసా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 'ఉద్యోగులకు డీఏ, పీఆర్‌సీలు లేవు. రిటైరైనవారు, ఉద్యోగులు, విద్యార్థులను బెదిరించి ఏం సాధిస్తావు రేవంత్‌రెడ్డీ? తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగుల జీతాల్లోంచి పది శాతం కటింగ్ అన్నారు కదా! పెన్షనర్లు నీ తల్లిదండ్రుల్లాంటి వారేకదా.. నీ జీతంలోంచి కోత పెట్టాలా? ఇంతమందిని వేధించి ఏం సాధిస్తావు? మీరు నడుపుతున్నది సర్కారా లేక రౌడీ దర్బారా?'అని దుయ్యబట్టారు.

**మీరే న్యాయమూర్తులు**

'జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆషామాషీ ఎన్నిక కాదు. పదేళ్ల బీఆర్ఎస్ అభివృద్ధికి, రెండేళ్ల కాంగ్రెస్ అరాచకానికి మధ్య జరుగుతున్న పోటీ. ఇది బీఆర్ఎస్ వికాసానికి, కాంగ్రెస్ విధ్వంసానికి, సంక్షేమానికి%-% సంక్షోభానికి మధ్య జరుగుతున్న పోటీ. ఎవరి పాలన బాగుంటే వారికి ఓటెయ్యండి. 4 కోట్ల మంది 4 లక్షల ఓటర్ల వైపు చూస్తున్నారు. ఈ ఎన్నికల్లో సరైన వారినే గెలిపించండి. మీరే న్యాయనిర్ణేతలు. కేసీఆర్ అధికారంలోకి వచ్చినప్పుడున్న జనరేటర్లు, ఇన్వర్టర్లు, నీటికోసం ధర్నాల వంటి సమస్యల్ని ఒక్కటొక్కటిగా పరిష్కరించాం. అందరినీ అమ్మలా అక్కున చేర్చుకునే హైదరాబాద్‌లో కార్మికులకు పని కల్పించాం. పదిలక్షలకు పెరిగిన ఐటీ ఉద్యోగులతోపాటే రియల్ ఎస్టేట్, వివిధ వ్యాపారాలు పెరిగాయి. శాంతి భద్రతల సమస్యల్లేకుండా నగరాన్ని కంటికి రెప్పలా కాపాడిన ఘనత కేసీఆర్‌ది. మడిలో ఉండే రైతును, బడిలో ఉండే టీచర్‌ను, గుడిలో ఉండే పూజారిని, చర్చిలో ఉండే పాస్టర్‌ను, మసీదులో ఉండే ఇమాంను ఇలా.. సబ్బండ వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసగించింది. కేసీఆర్, కేటీఆర్‌ల రెండు ఉద్యోగాలు ఊడగొడితే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని ఎన్నికలకు ముందు రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ నెరవేర్చనందున ఇప్పుడు నిరుద్యోగులు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు'అని కేటీఆర్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు 420 హామీలిచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్కటీ అమలు చేయకుండా అన్నివర్గాలను మోసం చేసిందని ఆరోపించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత ఉచిత నీటి పథకం కూడా ఎత్తివేసి వేలకువేల బిల్లులు ఇస్తుందని అన్నారు. హైడ్రా పేదలపైనే ప్రతాపం చూపుతుందని.. మంత్రులు, పెద్దల జోలికి పోదని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఓటర్లు ఇచ్చే తీర్పుతో కాంగ్రెస్ మైండ్ బ్లాంక్ కావాలని తెలిపారు.

# బిజినెస్

## అభరణాల ఎగుమతులకు ట్రంప్ దెబ్బ



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత్‌పై విధించిన అధిక టారిఫ్‌లు దేశ ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా అభరణాలు, రత్నాల ఎగుమతులు భారీగా దెబ్బతిన్నాయి. భారత అభరణాలు, రత్నాలపై ట్రంప్ విధించిన 50 శాతం టారిఫ్‌లతో గడిచిన సెప్టెంబర్‌లో విలువైన రత్నాలు, ముత్యాలు, విలువైన రంగురాళ్ల ఎగుమతులు 76.7 శాతం క్షీణించాయి. బంగారం, ఇతర విలువైన లోహాల ఆభరణాల ఎగుమతులు 71.1 శాతం పడిపోయాయి. ఈ ఏడాది మే-సెప్టెంబర్ కాలంలో 58 శాతం క్షీణించి 202..8 మిలియన్లకు పతనమయ్యాయి. గతేడాది ఇదే కాలంలో వీటి ఎగుమ తులు 500.2 మిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ట్రంప్ అధిక సుంకాల కారణంగా యుఎస్ కొనుగోలు దారులు ఇప్పుడు థారులాండ్, వియత్నాం, చైనా వంటి ఇతర దేశాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ దేశాలు 20-30 శాతం మధ్య తక్కువ సుంకాలను కలిగి ఉన్నాయి. భారత్‌లో రత్నాలు, ఆభరణాల రంగం లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తోంది. వీటి ఎగుమతుల క్షీణతతో ఈ రంగంలోని ఉద్యోగాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో రత్నాలు, అభరణాల రంగాలను ఆదుకోవడానికి తమకు వడ్డీ రాయితీలు, అత్యవసర రుణాలివ్వాలని జిజెఇపిసి కేంద్రాన్ని కోరుతోంది.

## అనిల్ అంబానీ రూ.3 వేల కోట్ల ఆస్తులు అటాచ్



రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీకి చెందిన రూ.3వేల కోట్ల పైగా విలువైన ఆస్తులను ఎన్ ఫోర్స్ డైరెక్టరేట్ (ఇడి) అటాచ్ చేసింది. అటాచ్ చేసిన ఆస్తుల లిస్టులో ఆయన ఇంటితో పాటు పలు కమెర్షియల్ ప్రాపర్టీలు ఉన్నాయి. ఈ మేరకు ఇడి అధికారిక వర్గాలు సోమవారం పలు వివరాలను వెల్లడించాయి. బ్యాంకుల నుంచి రుణం తీసుకున్న ఆయన వాటిని వ్యాపారం కోసం ఉపయోగించకుండా మనీలాండరింగ్ ద్వారా వేరే ఖాతాలకు మళ్లించిన కేసులో ఇడి ఈ నిర్ణయం తీసుకుంది. అటాచ్ చేసిన అస్తుల్లో అనిల్ అంబానీకి చెందిన ముంబయిలోని ఆయన నివాసం, గ్రూప్ సంస్థల యాజమాన్యంలోని ఇతర నివాస, వాణిజ్య ఆస్తులు ఉన్నాయి. వీటికి సంబంధించి తాత్కాలిక ఉత్తర్వులను ఇడి జారీ చేసింది. అనిల్ అంబానీ గ్రూప్ కంపెనీలు కోట్ల రూపాయల బ్యాంకు రుణాల మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో సిబిఐ తొలుత దర్యాప్తు చేపట్టింది. ఆ సంస్థ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఇడి దీనిపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. తాజాగా ఢిల్లీలోని మహారాజా రంజిత్‌సింగ్ మార్గ్‌లోని రిలయన్స్ సెంటర్‌కు చెందిన భూమి, నోయిడా, ఘజియాబాద్, ముంబయి, పూణే, థానే, హైదరాబాద్, చెన్నరు, ఆంధ్రపదేశ్ లోని తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న అనేక ఆస్తులు అటాచ్ చేసిన జాబితాలో ఉన్నాయి. ఈ అటాచ్ చేయబడిన ఆస్తుల విలువ సుమారు 3,084 కోట్లుగా ఉంటుందని అంచనా.

# భారత్‌లో ఆ కార్లన్నీ వెనక్కి.. కంపెనీ ప్రకటన



సొంత కారు అనేది భారతీయుల్లో పెరుగుతున్న అభిరుచి. చాలా మంది తమకంటూ సొంత ఇల్లు, అందులో కారు ఉండాలని భావిస్తుంటారు. ధనవంతులు అయితే రెండు మూడు ఆపైన కార్లు కొంటారు.అయితే కారు కొనుగోలు చేయడంతోనే సరిపోదు దాని నిర్వహణ సైతం చాలా ముఖ్యం. లేదంటే ఏదైనా సమస్య ఏర్పడినప్పుడు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అందుకే కారు తయారు చేసిన కంపెనీ ఇచ్చే అప్డేట్స్ ఎప్పుడూ అనుసరిస్తూ ఉండాలి. కొన్నిసార్లు కంపెనీలు ఏదైనా సమస్య ఏర్పడినట్లు గుర్తిస్తే రీకాల్ చేస్తాయి. నిర్దేశిత సమయంలో తయారు చేసిన కార్లను వెనక్కి పిలిపించి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తాయి. అలా ఇప్పుడు ఓ కంపెనీ భారత్‌లో రీకాల్ చేసింది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీల్లో ఒకటైన పోర్ష్చే భారత దేశంలోని పనామెరా కార్లను రీకాల్ చేసింది. పనామెరా కారు ఉపయోగిస్తున్న వినియోగదారులందరూ ఈ విషయాన్ని తెలుసుకోవాలి. అయితే రీకాల్ ద్వారా సమస్య పరిష్కారానికి ఎలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని కంపెనీ తెలిపింది. మొత్తంగా 158 యూనిట్లను వెనక్కి పిలిపిస్తున్నట్లు పేర్కొంది. వాహనాపీ వెబ్‌సైట్‌లోని వివరాల ప్రకారం పనామెరా మోడల్ కార్లలోని ఎయిర్ బ్యాగ్ సిస్టమ్‌లో లోపం ఉన్నట్లు గుర్తించింది. ఎయిర్ బ్యాగ్ వ్యవస్థలోని సమస్యను పరిష్కరించేందుకు పోర్ష్చే కంపెనీ ఆయా కార్లను రీకాల్ చేసినట్లు తెలుస్తోంది. పోర్ష్చే పనామెరా కార్లు ఉపయోగిస్తున్న వారు బ్రాండ్ అధికారిక రీకాల్ పోర్టల్ లోకి వెళ్లి తమ వాహన గుర్తింపు సంఖ్య ఇన్‌పుట్ చేసి వారి కారు రీకాల్ లిస్టులో ఉందో లేదో తెలుసుకోవచ్చని కంపెనీ పేర్కొంది. 2023, జూలై 19 నుంచి 2025 సెప్టెంబర్ 2వ తేదీ మధ్య తయారైన కార్లను రీకాల్ చేసినట్లు వెల్లడించింది. ఈ తేదీల మధ్య తయారు చేసిన కార్లు కొనుగోలు చేసిన యజమానులు వెంటనే వివరాలు తనిఖీ చేసి కంపెనీకి రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఎయిర్ బ్యాగ్ వ్యవస్థలో ఏర్పడిన సమస్య వల్ల వాహన వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడనుంది. ప్రమాదం జరిగినప్పుడు అవి తెరుచుకోకపోతే ప్రాణాలు కోల్పోవచ్చని తెలిపింది. దీనిని దృష్టిలో ఉంచుకుని కంపెనీ రీకాల్ జారీ చేసినట్లు తెలుస్తోంది. రీకాల్ చేసిన కార్లలో ఎయిర్ బ్యాంక్ సిస్టమ్ సమస్యను కంపెనీ ఉచితంగానే రిపేర్ చేయనుంది. కాబట్టి దీని కోసం కస్టమర్లు లేదా వినియోగదారులు ఎలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని కంపెనీ పేర్కొంది. పోర్ష్చే కంపెనీ గతంలో ఆస్ట్రేలియాలోనూ పనామెరా కార్లను రీకాల్ చేసింది. ఇలాంటి ఎయిర్ బ్యాగ్ సిస్టమ్ సమస్యను గుర్తించిన క్రమంలోనే పలు యూనిట్లను వెనక్కి పిలిపించింది.

# అమెరికాకు తగ్గిన భారత ఎగుమతులు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత్‌పై విధించిన అధిక టారిఫ్‌లు దేశ ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ ఏడాది మే నుంచి సెప్టెంబర్‌లో యుఎస్‌కు ఎగుమతులు ఏకంగా 37.5 శాతం పతనమయ్యాయని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇన్షియేటివ్ (జీటీఆర్ఐ) ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ఈ ఐదు నెలల కాలంలో యుఎస్‌కు 5.5 బిలియన్ డాలర్ల విలువ చేసే సరకుల సరఫరా మాత్రమే జరిగింది. గతేడాది ఇదే కాలంలో ఏకంగా 8.8 బిలియన్ల ఎగుమతులు నమోదయ్యాయి. ఏప్రిల్ 2 నుంచి ప్రారంభమైన అదనపు సుంకాలు ఆగస్టు చివరి నాటికి 50 శాతానికి పెంచుతూ ట్రంప్ నిర్ణయాలు చేశారు. అధిక టారిఫ్‌లు భారత పరిశ్రమలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్లు, ఫార్మాస్యూటికల్స్, రత్నాలు అండ్ ఆభరణాలు, వస్త్రాలు, సోలార్ ప్యానెల్‌లు, రసాయనాలు, సముద్ర ఉత్పత్తులు వంటి కీలక రంగాలు ఎక్కువగా ప్రభావితమయ్యాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 58 శాతం పతనమై 884.6 మిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. గతేడాది ఇదే నాలుగు నెలల్లో 2.29 బిలియన్ల ఎగుమతులు జరిగాయి. ఇదే సమయంలో రత్నాలు అభరణాల ఎగుమతులు 500.2 మిలియన్ డాలర్లుగా ఉండగా.. గడిచిన మే-సెప్టెంబర్ కాలంలో 58 శాతం క్షీణించి 202..8 మిలియన్లకు పతనమయ్యాయి. సోలార్ ప్యానెల్ ఎగుమతులు 60.8 శాతం పతనంతో 79.4 మిలియన్లకు తగ్గాయి. ఔషధ ఉత్పత్తుల ఎగుమతులు 15.7 శాతం, వస్త్రాలు, రసాయనాలు, వ్యవసాయ ఉత్పత్తులు వంటి రంగాలు 33 శాతం పతనాన్ని చవి చూశాయి.

# స్పోర్ట్స్

# కప్ చేజారినా నంబర్ 1 ర్యాంక్..

# తొలిసారి టాప్-10లో జెమీమా..!

ఐసీసీ మహిళల వన్డే ప్రపంచ కప్‌లో మెరిసిన క్రికెటర్లు ర్యాంకింగ్స్‌లో సత్తా చాటారు. సెమీఫైనల్లో ఆస్ట్రేలియాపై అజేయ శతకంతో జట్టును గెలిపించిన జెమీమా రోడ్రిగ్స్ తొలిసారి టాప్-10లోకి దూసుకొచ్చింది. అయితే.. భారత ఓపెనర్ స్మృతి మంధానకు మాత్రం దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వొల్వార్డ్ట్ షాకిచ్చింది. పదమూడో సీజన్ ప్రపంచకప్‌లో సఫారీలకు కప్ అందించలేకపోయిన లారా వ్యక్తిగతంగా మైలురాయికి చేరుకుంది. కెరీర్‌లోనే అత్యుత్తమంగా 814 రేటింగ్ పాయింట్స్‌తో నంబర్ 1 ర్యాంక్ కైవసం చేసుకుంది. వరల్డ్ కప్ ముందు నుంచి టాప్‌లో ఉన్న మంధాన టోర్నీ ముగిసే ఒక ర్యాంక్ కోల్పోయింది. స్వదేశంలో జరిగిన మెగా టోర్నీలో శుభారంభాలు ఇస్తూ ఒక సెంచరీ, ఒక అర్ధ శతకంతో టీమిండియా విజయంలో కీలకమైన తను రెండో ర్యాంక్‌లో కొనసాగుతోంది. ప్రపంచ కప్‌లో సూపర్ ఫామ్ కొనసాగించి వరుసగా రెండు శతకాలు బాదిన లారా వన్డేల్లో ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. అదిరే బ్యాటింగ్‌తో దక్షిణాఫ్రికాను ముందుండి నడిపించిన ఆమె ఫైనల్లోనూ 101 రన్స్‌తో పోరాడిన జట్టును గెలిపించలేకపోయింది. అయితే.. టోర్నీలో 571 రన్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలిచిన లారా టీమిండియా వైస్ కెప్టెన్ మంధానను రెండో స్థానానికి నెట్టేసింది. ప్రస్తుతం మంధాన ఖాతాలో 811 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. టీ20 బ్యాటర్ల జాబితాలోనూ ఆమె రెండో స్థానంలోనే కొనసాగుతోంది.



**ఆ సెంచరీతో టాప్‌లోకి**

వరల్డ్ కప్ నాకౌట్ పోరులో ఆస్ట్రేలియాపై చిరస్మరణీయ సెంచరీ జెమీమా రోడ్రిగ్స్‌కు ప్లస్ అయింది. పటిష్టమైన ఆసీస్ పేస్ దళాన్ని ఎదుర్కొని 127 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును ఫైనల్ చేర్చిన జెమ్మీ.. ఏకంగా తొమ్మిది స్థానాలు మెరుగుపరచుకొని మొదటిసారి వన్డే ర్యాంకిగ్స్‌లో టాప్ - 10లోకి దూసుకొచ్చింది. సెమీస్‌లో భారత్‌పై సెంచరీతో మెరిసిన ఫొబె లిచ్‌ఫీల్డ్ 13 స్థానాలు మెరుగుపడి.. 13వ స్థానం సాధించింది. 215 పరుగులు, 22 వికెట్లతో 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా ఎంపికైన దీప్తి శర్మ ఆల్‌రౌండర్ల విభాగంలో నాలుగో ర్యాంక్‌కు ఎగబాకింది.

## ఆర్సీబీకి కొత్త హెడ్ కోచ్..



ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌కు ముందు డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తమ కోచింగ్ స్టాఫ్‌లో కీలక మార్పులు చేసింది. తమ జట్టు కొత్త హెడ్ కోచ్‌గా తమిళనాడు మాజీ క్రికెటర్ మలోలన్ రంగరాజన్‌ను ఆర్సీబీ యాజమాన్యం నియమించింది. రెగ్యూలర్ హెడ్ కోచ్ ల్యూక్ విలియమ్స్ బిగ్ బాష్ లీగ్ లో అడిలైడ్ స్ట్రైకర్స్‌తో ఒప్పందం కుదర్చుకోవడంతో రాబోయే డబ్ల్యూపీఎల్ ఎడిషన్‌కు దూరంగా ఉండనున్నాడు. ఈ క్రమంలోనే విలియమ్స్ స్థానాన్ని రంగరాజన్‌తో ఆర్సీబీ భర్తీ చేసింది. రంగరాజన్ గతంలో ఆర్సీబీ పురుషుల, మహిళల జట్లకు స్కౌట్, ఫీల్డింగ్ కోచ్‌గా పనిచేశారు. మరోవైపు ఇంగ్లండ్ మాజీ పేసర్ అన్యా ష్రబ్సోల్‌ను తమ బౌలింగ్ కోచ్‌గా ఆర్సీబీ ఎంపిక చేసింది. అన్యా గతంలో ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధానతో కలిసి 'ది హండ్రెడ్'లో సదరన్ బ్రేవ్ తరఫున ఆడింది. ష్రబ్సోల్..గత సీజన్ వరకు బౌలింగ్ కోచ్‌గా పనిచేసిన సునేత్ర పరంజాపే స్థానంలో బాధ్యతలు చేపట్టనుంది. ష్రబ్సోల్ ఇంగ్లండ్ తరఫున 86 వన్డేలు, 79 టీ20లు, 8 టెస్ట్‌లు ఆడింది. ఇక బ్యాటింగ్ కోచ్‌గా ఆర్ మురళీధర్, హెడ్ ఫిజియోగా నవనీత గౌతమ్ తమ పదవుల్లో కొనసాగనున్నారు. కాగా ఈ నెలాఖరులో డబ్ల్యూపీల్ మినీ వేలం జరగనుంది. నవంబర్ 5లోపు ఆయా ఫ్రాంచైజీలు ఆటగాళ్ల రిటెన్షన్ జాబితాను సమర్పించాలి.

## ఆసియా కప్‌లో హద్దుమీరిన పాక్ పేసర్‌పై నిషేధం.. భారత కెప్టెన్‌కు భారీ జరిమానా..!



ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్ క్రికెటర్ల తీరుపై విచారణ చేపట్టిన ఐసీసీ కీలక నిర్ణయాలు తీసుకుంది. క్రికెట్ మైదానంలో రెచ్చగొట్టే చేష్టలు, రాజకీయ అంశాలను ప్రస్తావించడాన్ని ఏమాత్రం సహించమని స్పష్టం చేసింది. భారత్, పాకిస్థాన్ మధ్య తొలి లీగ్ దశ మ్యాచ్‌లో రెచ్చగొట్టే సంజ్ఞలు చేసినందుకుగానూ పేసర్ హ్యారిస్ రవుఫ్ పై రెండు మ్యాచ్‌ల నిషేధం విధించింది. ఐసీసీ నియమావళిని ఉల్లఘించినందుకు భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కు మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా వేసింది. ఆసియా కప్‌లో లీగ్ దశలో భాగంగా సెప్టెంబర్ 14న భారత్, పాకిస్థాన్ మ్యాచ్ జరిగింది. ఆ మ్యాచ్ టాస్ సమయంలో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పాక్ కెప్టెన్ సల్మాన్ అఘాతో షేక్ హ్యాండ్ చేసేందుకు నిరాకరించాడు. ఇక బౌండరీ వద్ద ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు భారత ప్రేక్షకులు హ్యారిస్ రవుఫ్‌ను కోహ్లీ కోహ్లీ అని ఆటపట్టించారు. అందుకు అతడు విమానాల్ని కూల్చివేసినట్టుగా సంజ్ఞలు చేశాడు. అంతేకాదు ఆరు జెట్లను కూల్చాం అని చేతివేళ్లను చూపిస్తూ భారత క్రికెటర్లనే కాదు అభిమానులను రెచ్చగొట్టాడు. అనంతరం పాక్ ఇన్నింగ్స్‌లో అర్ధశతకం తర్వాత ఓపెనర్ ఫర్హాన్ గన్ సెలబ్రేషన్ చేసుకున్నాడు. వీరి చర్యలను తీవ్రంగా పరిగణించిన భారత బోర్డు రిఫరీకి ఫిర్యాదు చేసింది. అయితే.. మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ పహల్గాం మృతులకు విజాయన్ని అంకితమివ్వడం, భారత సైనికుల పరాక్రమాన్ని కొనియడడంపై పాక్ బోర్డు అభ్యంతరం తెలిపింది. తమ సారథితో కరచాలనం చేయకపోగా.. రాజకీయ వ్యాఖ్యలు చేశాడని సూర్యపై ఫిర్యాదు చేసింది. అయితే.. టోర్నీ సమయంలో గొడవను పెద్దది చేయడం ఇష్టంలేక తాత్కాలికంగా హెచ్చరికలతో సరిపుచ్చింది ఐసీసీ. తాజాగా ఇరుదేశాల బోర్డుల ఫిర్యాదులపై విచారణ చేపట్టిన ఐసీసీ నియమావళిని ఉల్లంఘించినందుకు కఠిన చర్యలు తీసుకుంది.



## చైతూ సరసన సంక్రాంతికి వస్తున్నాం బ్యూటీ.. ఫస్ట్ లుక్ అదుర్స్!

తండేల్ మూవీ తర్వాత అక్కినేని హీరో నాగచైతన్య భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకొస్తున్నారు. ఈ మూవీ కోసం కార్తీక్ దండుతో ఆయన జతకట్టారు. చైతూ కెరీర్‌లో 24వ చిత్రంగా రానున్న ఈ సినిమాను ఎన్‌సీ24 వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కిస్తున్నారు. అడ్వెంచరస్ మైథాలజీ చిత్రంగా రానున్న ఈ మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ మూవీకి సంబంధించి బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాలో సంక్రాంతికి వస్తున్నాం బ్యూటీ మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా కనిపించనుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ అడ్వెంచరస్ మూవీలో దక్ష పాత్రలో మెప్పించనుంది. తాజాగా రిలీజైన పోస్టర్ చూస్తుంటే పురావస్తు శాఖలో శాస్త్రవేత్తగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది రిలీజైన సంక్రాంతికి వస్తున్నాం మూవీలోనూ ఐపీఎస్ ఆఫీసర్‌గా నటించిన సంగతి తెలిసిందే. ఈ సారి మరో డిఫరెటంట్ రోల్‌తో అభిమానులను అలరించనున్నట్లు పోస్టర్ చూస్తే అర్థమవుతోంది.

## బాలీవుడ్ అడల్ట్ కామెడీ 'మస్తీ 4' ట్రైలర్ విడుదల

బాలీవుడ్ అడల్ట్ కామెడీ ఫ్రాంచైజీ 'మస్తీ' నుంచి మరో కొత్త చిత్రం రాబోతుంది. బాలీవుడ్ హీరోలు రితేశ్ దేశ్‌ముఖ్, వివేక్ ఒబెరాయ్, ఆఫ్తాబ్ శివదాసాని ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మస్తీ 4'. ఈ సినిమాకు మిలన్ జవేరి దర్శకత్వం వహిస్తుండగా.. శ్రేయ శర్మ, రూహి సింగ్, ఎల్నాజ్ నోరౌజి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ ట్రైలర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.






## సుధీర్ బాబుకి జటిలమైన పరీక్ష

ఈ వారం విడుదలవుతున్న వాటిలో బడ్జెట్ పరంగా పెద్ద సినిమా జటాధరనే. సుధీర్ బాబు హీరోగా రూపొందిన ఈ హారర్ కం డివోషనల్ డ్రామా కోసం బాలీవుడ్ నిర్మాతలు గట్టిగానే ఖర్చు పెట్టారు. ప్యాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేస్తున్నారు. ఇటీవలే జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్లో సుధీర్ బాబు మనసు విప్పి మాట్లాడిన నిజాలు మూవీ లవర్స్ ని ఆకట్టుకున్నాయి. లేనిపోని భేషజాలు హీరోయిజం చూపించకుండా ఉన్నది ఉన్నట్టు చెప్పేసి తను ఎంత కష్టపడింది చెప్పుకొచ్చాడు. అయితే జటాధరకు బయట పెద్దగా బజ్ లేదు. ట్రైలర్ విజువల్స్ బాగానే ఉన్నా జనాలకు పూర్తి స్థాయిలో రీచ్ కాలేకపోయాయి.ఈ నేపథ్యంలో దీని మీద బోలెడు ఆశలు పెట్టుకున్న సుధీర్ బాబుకి బాక్సాఫీస్ వద్ద జటిలమైన పరీక్షే ఎదురు కానుంది. ఎందుకంటే జటాధరా సోలోగా రావడం లేదు. కాంపిటీషన్ లో రష్మిక మందన్న ది గర్ల్ ఫ్రెండ్ ఉంది. దీని మీద హీరోయిన్ ఇమేజ్, జానర్ ఎఫెక్ట్ వల్ల ఓ మోస్తరు బజ్ ఉంది. విష్ణు విశాల్ డబ్బింగ్ మూవీ ఆర్యన్ మీద హైప్ రావడం అనుమానమే. తిరువీర్ ది గ్రేటెస్ట్ ప్రీ వెడ్డింగ్ షో కూడా హైప్ సమస్యతో ఇబ్బంది పడుతోంది. సో ఎలా చూసుకున్నా మాస్ ఆడియన్స్ కి ఫస్ట్ ఛాయస్ అయ్యేందుకు జటాధరాకు అవకాశాలున్నాయి. కాకపోతే టాక్ పాజిటివ్ గా రావాల్సిన అవసరం చాలా ఉంది. ఇది కనక నెగ్గితే సుధీర్ బాబుకి మళ్ళీ మార్కెట్ ఓపెనవుతుంది. గత కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో ఫలితాలు ఇవ్వలేకపోయాయి. హరోంహర ఒకటే కొంచెం పర్వాలేదనిపించుకుంది కానీ మరీ అద్భుతాలేం చేయలేదు. సో జటాధరా సక్సెస్ అయితే తిరిగి అవకాశాలు ఊపందుకుంటాయి.



## తొలి మెరుపు ఏంటో మరి? దుల్కర్ సల్మాన్ కాంత నుంచి కొత్త పోస్టర్

మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న సినిమా కాంత పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ పాన్ ఇండియా సినిమా నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్, టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీని నవంబర్ 14న విడుదల చేస్తున్నారు. ఇటీవలే రేజ్ ఆఫ్ కాంత ట్రాక్‌ను విడుదల చేయగా సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ సాయంత్రం 4 గంటలకు తొలిమెరుపు ఉండబోతుందని నేడు కొత్త పోస్టర్ లాంచ్ చేశారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే, సముద్రఖని రోల్స్‌తో డిజైన్ చేసిన పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ ఆ తొలి మెరుపు ఏంటనేది మరికొద్దిసేపట్లో క్లారిటీ రానుంది. ఇప్పటికే కాంత మూవీ నుంచి అమ్మాడివే సాంగ్‌ను విడుదల చేశారని తెలిసిందే. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే కాంబోలో వచ్చే ఈ మెలోడీ ట్రాక్ మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేస్తోంది. భారతీయ సినిమాలో 1960ల నాటి గత యుగానికి నివాళిగా తెరకెక్కుతున్న కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు.

## విజయ్‌తో ఎంగేజ్‌మెంట్.. టాక్ షోలో దొరికిపోయిన రష్మిక!



ఈ ఏడాది వరుస సినిమాలతో దూసుకెళ్తోన్న బ్యూటీ రష్మిక మందన్నా. ఇప్పటికే ఛావాతో బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టిన ఈ బ్యూటీ.. ఇటీవలే థామా మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అయితే ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అంతగా ఆకట్టుకోలేకపోయింది. ప్రస్తుతం రష్మిక నటించిన ది గర్ల్‌ఫ్రెండ్ రిలీజ్‌కు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే మూవీ ప్రమోషన్లతో బిజీగా ఉంది ముద్దుగుమ్మ. ఈ సినిమా నవంబర్ 7న థియేటర్లలో సందడి చేయనుంది. ది గర్ల్‌ఫ్రెండ్ మూవీ ప్రమోషన్లలో భాగంగా రష్మిక తాజాగా టాలీవుడ్ టాక్ షోకు హాజరైంది. నటుడు జగపతిబాబు హోస్ట్ చేస్తున్న జయమ్ము..నిశ్చయమ్మురా టాక్ షోలో సందడి చేసింది. ఈ షోలో పాల్గొన్న రష్మిక చేతికి రెండు ఉంగరాలు కనిపించడంతో అందరి దృష్టి వాటిపై పడింది. ఈ సందర్భంగా రష్మికను జగపతిబాబు సరదాగా ఆటపట్టించారు. దళపతి విజయ్, విజయ్ సేతుపతి, విజయ్ దేవరకొండతో ఫ్రెండ్‌షిప్, విజయ్ సేతుపతి ఫ్యాన్, దళపతి విజయ్‌కి ఆల్ టైమ్ ఫ్యాన్ ఇలా విజయాన్ని సొంతం చేసేసుకున్నావా? అంటూ ఫన్నీగా మాట్లాడారు. ఆ తర్వాత చేతికి ఉన్న రింగ్స్‌ను సెంటిమెంట్‌తోనే పెట్టుకున్నావా అని జగపతిబాబు అడిగారు. దీనికి రష్మిక మాట్లాడుతూ.. అవీ చాలా ఇంపార్టెంట్ అని ముద్దుగుమ్మ చెప్పేసింది. వాటిలో ఒక రింగ్ ఫేవరేట్ అయి ఉంటుంది.. దానికి ఓ హిస్టరీ కూడా ఉంటుందని జగపతి నవ్వుతూ అన్నారు. దీనిపై ఆడియన్స్ ఏదో గోల చేస్తున్నారు.. అదేంటో కనుక్కోండని రష్మికతో చెప్పగా.. అది తాను ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్నానంటూ సంతోషం వ్యక్తం చేసింది. అయితే గతనెలలో రష్మిక– విజయ్ దేవరకొండకు ఎంగేజ్‌మెంట్ జరిగిందని వార్తలొచ్చాయి. కానీ ఈ విషయాన్ని ఎవరూ కూడా అధికారికంగా ప్రకటించలేదు. దీంతో టాలీవుడ్ ప్రియులతో పాటు అభిమానుల్లోనూ సస్పెన్స్ నెలకొంది. ఇటీవల తరచుగా రష్మిక చేతికి ప్రత్యేక రింగ్ కనిపించడంతో నిశ్చితార్థం జరిగినట్లు ఫ్యాన్స్ ఫుల్‌గా ఫిక్సయిపోయారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.